20 . 04. 2026
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి : 07 సంచిక : 307 , పేజీలు : 12 వెల : రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper

## మేధావులారా.. డీలిమిటేషన్, మహిళా బిల్లుపై పెదవి విప్పండి



5లో



2లో

## అమెరికాను నమ్మలేం.. రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్

- అమెరికా వైరుధ్యపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శ
- ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేయడమే ఇందుకు నిదర్శనమన్న ఇరాన్
- అమెరికాపై నమ్మకం లోపించిందని, జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత అని స్పష్టం



## కాళేశ్వరంపై సీబీఐ విచారణ విషయంలో

# అడుగు ముందుకు పడుతోంది

- మేడిగడ్డ వద్ద పియర్స్ వద్ద శాంపిల్ల సేకరణను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- డ్రోన్ బేస్ట్ జీపీఆర్ టెస్ట్‌కు సంబంధించి సీఎంకు వివరించిన అధికారులు
- సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పరిస్థితిపై సమీక్షించామన్న సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20 :** మూడు బ్యారేజీల పరిస్థితిపై అధ్యయనం చేసిన అధికారులతో చర్చించామని తెలిపారు. కాళేశ్వరం వద్ద ఎల్ అండ్ టీ గెస్ట్‌హౌస్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల లోపాలపై ఎలా ముందుకెళ్లాలో ఒక స్పష్టత వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారం ఉందని అన్నారు. ఇకనుంచి జరిగే ప్రతీ పనిలో ఎన్‌డీఎస్‌ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని, ప్రతీ పనిలో ఎన్ డీఎస్‌ఏ అనుమతి తీసుకుని పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

2

## 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు

# భారత్-కొరియా మధ్య వాణిజ్యం

**భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలకు ప్రజాస్వామ్య విలువలే పునాదని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి**



**న్యూఢిల్లీ, వెలుతురు ఏప్రిల్ 20:** భౌగోళిక రాజకీయ అస్థిరతల దృష్ట్యా, పెరుగుతున్న వాణిజ్య అంతరాయాల నేపథ్యంలో భారత్-దక్షిణ కొరియాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇరు దేశాల మధ్య ఉన్న CEPA (సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం) చర్చలు ప్రారంభించ డానికి అంగీకరించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్‌ల మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయాన్ని ప్రకటించాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం కలిసి పనిచేయాలని కూడా ఇరుపక్షాలు తీర్మానిం చాయి. మూడురోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన

మిగతా 2లో

## పర్యాటక ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి



2లో

- పర్యాటకులు పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలి
- ఆధునాతన బోట్లను అందుబాటులోకి తీసుకురావాలి
- పర్యాటక శాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు



3లో

## బీజేపీకి లొంగిపోయిన అన్నాడీఎంకే- తమిళనాడును పాలించాలనే ఉద్దేశంతో RSS

- అవినీతి కారణంగా ఏఐఏడీఎంకే బీజేపీకి లొంగిపోయిందన్న రాహుల్
- తమిళ సంస్కృతి, భాషను కాపాడేందుకు డీఎంకేఉకాంగ్రెస్ కట్టుబడి ఉన్నాయని వ్యాఖ్య
- మణిపూర్ ఉద్రిక్తతలపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు



2లో

## నేతాజీపై పదేపదే పిటిషన్లా?: సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

- నేతాజీపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని కొట్టివేసిన సుప్రీంకోర్టు
- నేతాజీని 'జాతీయ పుత్రుడిగా' ప్రకటించాలన్న వినతి తిరస్కరణ
- పదేపదే ఇలాంటి పిటిషన్లు వేయొద్దని పిటిషనర్‌కు తీవ్ర హెచ్చరిక
- చారిత్రక అంశాలపై తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన ధర్మాసనం
- గతంలో నేతాజీ అస్థికలపైనా ఇలాంటి పిటిషన్‌ను తిరస్కరించిన వైనం

# నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలు



- బూత్ నుంచి డివిజన్ స్థాయి వరకు కాంగ్రెస్ కమిటీలు
- హర్కార చైర్మన్‌గా 'ప్రొటోకాల్ కమిటీ' ఏర్పాటు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణంపై టీపీసీసీ దృష్టి సారించింది. సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా పోలింగ్ బూత్ స్థాయి నుంచి గ్రామ, మండల, టౌన్, డివిజన్ స్థాయి వరకు కమిటీల నియామకాన్ని సమన్వయం చేసుకునేందుకు నియోజ వకర్గాల వారీగా సమన్వయకర్తలను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ కుమార్‌గౌడ్ నియమించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూమ్ కోఆర్డినేటర్లను నియమించారు.

మిగతా 2లో

## 20 నెలలు నా ఉసురు పోసుకున్నారు.. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో జీవన్ రెడ్డి భావోద్వేగం

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఇన్నేళ్లు కాంగ్రెస్ పార్టీలో కొనసా గానని తెలిపారు. కానీ 20 మాసాలు నా ఉసురుపోసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతకాలం ఈ మానసిక క్షోభ భరించాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ బలోపేతానికి నాలుగు దశబ్దాలు పోరాడితే చివరకు దక్కింది ఏంటి.. నా జీవితం చివరి దశలో ఈ మానసిక్ష క్షోభ ఏంటని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమయంలో కేసీఆర్ నాకు చెయ్యిందించి అండగా ఉన్నారని తెలిపారు. జగిత్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో



మిగతా 3లో

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన జీవన్ రెడ్డి... కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్

- జగిత్యాల బహిరంగ సభలో కారు ఎక్కిన జీవన్ రెడ్డి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శ
- ఈరోజు కేసీఆర్ వస్తున్నారనే మేడిగడ్డకు రేవంత్ రెడ్డి వచ్చారని ఆగ్రహం



**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 20:** జగిత్యాల మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 40 మంది తన ముఖ్య అనుచరులతో కలిసి ఆయన 'కారు' ఎక్కారు. ఈ సభకు జగిత్యాల నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని,

మిగతా 2లో



2లో

## బీఆర్ఎస్ రాగానే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తాం : కేసీఆర్

**నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావను.. రేవంత్ రెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్**

హైడ్రా తెచ్చింది కాక దాన్ని జిల్లాలకూ తెస్తామంటున్నారని, బీఆర్ఎస్ రాగానే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామని, పనికిమాలిన హైడ్రాను పీకేసేందుకే తొలి సంతకం పెడతాని కేసీఆర్ తెలిపారు. మూసీని సక్కగ చేయాల్సిందే ఎవరూ కాదనరని, మూసీని సక్కగ చేయాలంటే 10 వేల ఇళ్లు కూల్చాలా? అని ప్రశ్నించారు. మూసీ పేరుతో భూములు కబ్జా పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

## లోయలో పడ్డ బస్సు



2లో

- 15మంది మృతి- పలువురికి గాయాలు
- జమ్మూకశ్మీర్‌లో బస్సు ప్రమాదం
- అనేకమంది మృతి- స్పందించిన లెప్టినెంట్ గవర్నర్, సీఎం- ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని మోదీ

## భారత్‌లో తొలి వ్యాక్సిన్‌కు గ్రీన్ సిగ్నల్

- డెంగీ నివారణకు భారత్‌లో తొలి వ్యాక్సిన్‌కు ఆమోదం
- జపాన్ సంస్థ అభివృద్ధి చేసిన 'క్యూడెంగా' టీకాకు పచ్చజెండా
- హైదరాబాద్‌లోని బయోలాజికల్ ఇ సంస్థలో ఉత్పత్తి
- 4 నుంచి 60 ఏళ్ల వయసు వారికి రెండు డోసుల వ్యాక్సిన్



3లో

# 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు భారత్-కొరియా మధ్య వాణిజ్యం : మోదీ

దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌తో ప్రధాని మోదీ ఢిల్లీలో సమావేశమయ్యారు. సెమీ కండక్టర్ల తయారీ, రక్షణ రంగం, హరిత ఇంధనం, సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం వంటి అంశాలపై ఇరు దేశాధినేతలు చర్చలు జరిపారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలకు ప్రజాస్వామ్య విలువలే పునాదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన అనేవి ఇరు దేశాల డీఎన్ఏలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఇరు దేశాల చర్చల అనంతరం మీడియా సమావేశంలో మట్లాడిన ప్రధాని, భారత్-దక్షిణ కొరియా మైత్రి ప్రపంచానికి శాంతి, స్థిరత్వ సందేశాన్ని ఇస్తుందని మోదీ అన్నారు.

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సమగ్ర వృద్ధి కోసం ఇరు దేశాలు ఒకే విధమైన దృక్పథాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. గత దశాబ్ద కాలంలో ఇరు దేశాల బంధం మరింత క్రియాశీలకంగా మారిందని వివరించారు. ప్రతి రంగంలోనూ కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటూ రెండు దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని మోదీ స్పష్టం చేశారు.

"భారత్-కొరియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 27 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా ఈరోజు మేము పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం. రెండు దేశాల మధ్య ఆర్థికపరమైన లావాదేవీలను సులభతరం చేసేందుకు భారత్-కొరియా ఫైనాన్షియల్ ఫోరమ్‌ను ప్రారంభించాం. వ్యాపార సహకారాన్ని బలోపేతం చేసేందుకు ఒక పారిశ్రామిక సహకార కమిటీని ఏర్పాటు చేశాం. కీలకమైన సాంకేతికత, సరఫరా గొలుసుల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఆర్థిక భద్రతా చర్చలకు శ్రీకారం చుడుతున్నాం. కొరియన్ కంపెనీలు, ముఖ్యంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు భారత్‌లో ప్రవేశించడాన్ని సులభతరం చేయడానికి కొరియన్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేస్తాం. వచ్చే ఏడాది కాలంలో భారత్-కొరియా వాణిజ్య ఒప్పందాన్ని అప్‌గ్రేడ్ చేస్తాం."

ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రస్తుతం అమల్లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని పునరుద్ధరించే అంశంపై భారత్- కొరియా చర్చలు జరిపినట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ తెలిపారు. కొరియా వాణిజ్య మంత్రి యో హాన్-కూతో జరిగిన సమావేశంలో ఈ ఒప్పందంపై చర్చించినట్లు వివరించారు. "భారత్-కొరియా జజుూరా (సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం) ఉన్నతీకరణ చర్చలను తిరిగి ప్రారంభం, పునరుద్ధరించే మార్గాలపై మాట్లాడం. అలాగే పారిశ్రామిక సహకారం, హరిత ఇంధనం, డిజిటల్ వాణిజ్య రంగాల్లో మరింత లోతైన సహకారానికి గల అవకాశాలపై చర్చించాం" అని గోయల్ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

2010 జనవరిలో అమల్లోకి వచ్చిన జజుూరా ఒప్పందంపై ఇరు దేశాలు దృష్టి సారించాయి.

ఇప్పటివరకు దీనికి సంబంధించి 10కి పైగా సమీక్షా సమావేశాలు జరిగాయి. ఉక్కు, బియ్యం, రొయ్యల వంటి కొన్ని ఉత్పత్తుల ఎగుమతులను పెంచే ఉద్దేశంతో దక్షిణ కొరియా మార్కెట్‌లో ఈ ఉత్పత్తుల విస్తరణకు అవకాశం ఇవ్వాలని భారత్ గతంలో కోరింది. కొరియా సంస్థలు భారతీయ ఉక్కును కొనుగోలు చేయకపోవడం వంటి సమస్యలను కూడా భారత్ ప్రస్తావించింది.

**దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం**

అంతకుముందు మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం లభించింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలు లీ జే మ్యుంగ్, ఆయన భార్య కిమ్ హీ క్యుంగ్‌లకు సాదర స్వాగతం పలికారు. అనంతరం లీ సైనిక గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత రాజ్‌ఘాట్‌కు వెళ్లిన జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

గాంధీజీ విగ్రహానికి పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అక్కడ ఉన్న సందర్శకుల పుస్తకంలో లీ తన సందేశాన్ని రాసి సంతకం చేశారు. ఎనిమిదేళ్ల తర్వాత దక్షిణ కొరియా దేశాధినేత భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ విషయంలో అడుగు ముందుకు పడుతోంది

**2023 అక్టోబర్‌లోనే కూలిపోయింది :** అనంతరం మీడియా సమావేశంలో గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రాజెక్టును యథాతథంగా కొనసాగిస్తే లాభం ఉండదని కేసీఆర్ భావించారన్న సీఎం కేసీఆర్ వచ్చి పేరు మార్చి, అంచనాలు మార్చి అవినీతికి తెరతీశారని సీఎం విమర్శించారు. రూ.34 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.50 లక్షల కోట్లకు పెంచారని అన్నారు. తనకు రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయని భావించారని, ఆనాడు గవర్నర్ నరసింహన్‌ను మభ్యపెట్టి అబద్ధాలు చెప్పించారని తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీలో లోపాలు ఉన్నాయని 2020లోనే ఇంజినీర్లు చెప్పారని గుర్తు చేశారు. ఇంజినీర్ల లేఖలను సీఎం, ఎల్ అండ్ టీ సంస్థ పట్టించుకోలేదని ఆరోపించారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలి పోయిందని ఆరోపించారు. అన్ని దాచిపెట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలని ప్రయత్నించారని, కాని ప్రకృతి మరొకటి తలచి అది పూర్తిగా కుంగిపోవడంతో ప్రపంచానికి అసలు విషయం తెలిసిందన్నారు.

**సీబీఐ విచారణకు అప్పగించాం :** కాళేశ్వరంపై సీబీఐ విచారణ విషయంలో అడుగు ముందుకు పడుతోందన్న సీఎం సీబీఐ విచారణలో కదలిక వచ్చిందని తెలిసి హడావుడిగా ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణను అడ్డుకునేందుకే ఢిల్లీకి వెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారని, కేంద్రం కాళ్లు పట్టుకునేందుకు హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని విమర్శించారు. మూడు బ్యారేజీల్లో నీళ్లు నింపటం ప్రమాదకరమని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని అన్నారు. ఘోర తప్పిదాలు జరిగాయని జస్టిస్ పీసీ ఘోష్ జ్యుడీషియల్ కమిషన్ కూడా చెప్పిందని, నివేదికపై అసెంబ్లీలో సుదీర్ఘమైన చర్చ చేసి కేసును సీబీఐ విచారణకు అప్పగించామని గుర్తు చేశారు.

**ఎందుకు విచారణ చేపట్టలేదు :** సీబీఐ విచారణకు అప్పగించి 9 నెలలు అవుతున్నా కేంద్రం నుంచి స్పందన లేదని, కేంద్రం ప్రభుత్వం కాళేశ్వరంపై ఇప్పటికీ సీబీఐ విచారణకు ఆదేశించలేదని, 2019 నుంచి ఈ ప్రాజెక్టు ద్వారా 162 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశామని తెలిపారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టును వృథాగా పోనీయలేమని, మరమ్మతులు పూర్తి చేసి ప్రాజెక్టును ఉపయోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వల్లే మనకు నీరు అందుతోందని తెలిపారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని కిషన్‌రెడ్డి అన్నారని, 9 నెలలు అవుతున్నా సీబీఐ ఎందుకు విచారణ చేపట్టలేదని ప్రశ్నించారు. న్యాయనిపుణులతో చర్చించేందుకు హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, కోర్టులో తీర్పు రిజర్వ్ అయ్యాక లాయర్లతో చర్చించటానికి ఏముంటుంది? అని ప్రశ్నించారు.

**మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీపై పూర్తి అవగాహన :** అంతకుముందు మేడిగడ్డ బ్యారేజ్ పియర్స్ వద్ద శాంపిళ్ల సేకరణను రేవంత్ రెడ్డి పరిశీలించారు. కుంగిన ఏడో బ్లాక్ వద్ద డ్రిల్లింగ్ పనులు సీఎం, మంత్రులు పరిశీలించారు. బ్యారేజీ వద్ద చేస్తున్న పరీక్షల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. సీఎంతో పాటు ఎన్‌డీఎస్ఏ ఛైర్మన్ అనిల్‌జైన్ మేడిగడ్డ బ్యారేజీ పరిశీలించారు. జియో టెక్నికల్, జియో ఫిజికల్, జీపీఆర్ శాంపిళ్లు ఎలా తీస్తున్నారో రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వం మొత్తం 520 శాంపిళ్లు సేకరించి సీడబ్ల్యూఆర్పీఎస్‌కు పంపనుంది. ల్యాబ్‌లో పరీక్షల తర్వాత మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీపై పూర్తి అవగాహన వస్తుంది. డ్రోన్ బేస్డ్ జీపీఆర్ టెస్ట్‌కు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు. ప్యార్లర్ క్రాస్ హోల్ సెస్మిక్ టెస్ట్ వివరాలను కూడా సీఎంకు వివరించారు.

**ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ :** అంతకు ముందు కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇవాళ కాళేశ్వరం పర్యటనకు వచ్చిన సీఎం మంత్రులతో కలిసి శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.198 కోట్లతో జరిగే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమి పూజ చేశారు. కాళేశ్వరం చేరుకున్న సీఎంకు మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ స్వాగతం పలికారు.

# నేతాజీపై పదేపదే పిటిషన్లా?: సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

**న్యూఢిల్లీ, వెలుతురు ఏప్రిల్ 20:** నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు సంబంధించిన చారిత్రక అంశాలపై పదేపదే ప్రజాప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలు కావడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. భారత స్వాతంత్ర్యం నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ) వల్లే సాధ్యమైందని ప్రకటించాలని, ఆయనకు 'జాతీయ పుత్రుడు' హోదా ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సోమవారం కొట్టివేసింది.

సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. పిటిషనర్ పినాక్‌పాణి మొహంతి గతంలోనూ ఇదే తరహా పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "కేవలం పాప్యులారిటీ కోసమే పిటిషనర్ ఇలాంటి పనులు చేస్తున్నట్లు కనిపిస్తోంది. చారిత్రక వాస్తవాలను న్యాయస్థానాలు నిర్ధారించలేవు" అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. పిల్ అధికార పరిధిని దుర్వినియోగం చేయవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది. నేతాజీ పుట్టినరోజు జనవరి 23, ఐఎన్ఏ వ్యవస్థాపక దినోత్సవం అక్టోబర్ 21 తేదీలను జాతీయ సెలవులుగా ప్రకటించాలని, కటక్‌లోని ఆయన జన్మస్థలాన్ని జాతీయ మ్యూజియంగా గుర్తించాలని పిటిషన్‌లో కోరారు. భవిష్యత్తులో పినాక్‌పాణి మొహంతి ఇదే అంశంపై ప్రజా ప్రయోజనాల పేరుతో ఎలాంటి వ్యాజ్యం దాఖలు చేసినా స్వీకరించవద్దని సుప్రీంకోర్టు తన రిజిస్ట్రీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అంతకుముందు, నేతాజీ భౌతిక అవశేషాలను జపాన్ నుంచి భారత్‌కు తీసుకురావాలని కోరుతూ మార్చి 12న దాఖలైన మరో పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించడం తెలిసిందే.

"ఈ అంశంపై ఇంకెన్నిసార్లు కోర్టుకు వస్తారు?" అని అప్పుడు ప్రశ్నించిన ధర్మాసనం, నేతాజీ ఏకైక చట్టబద్ధమైన వారసురాలిగా ఉన్న ఆయన కుమార్తె అనితా బోస్ నేరుగా కోర్టును ఆశ్రయించాలని సూచించింది. ఆమె తెరవెనుక నుంచి పోరాడలేరని కూడా వ్యాఖ్యానించింది.

# బీజేపీకి లొంగిపోయిన అన్నాడీఎంకే- తమిళనాడును పాలించాలనే ఉద్దేశంతో RSS

**తమిళనాడు, వెలుతురు ఏప్రిల్ 20:** తమిళనాడులోని అన్నాడీఎంకే అవినీతి కారణంగా బీజేపీకి లొంగిపోయిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రస్తుతం ఆ పార్టీ తమిళనాడులోకి బీజేపీ ప్రవేశానికి వాహనంలా మారిందని విమర్శించారు. మరికొద్ది రోజుల్లో రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ కన్యాకుమారిలో జరిగిన సభలో పాల్గొన్న రాహుల్, బీజేపీ-అన్నాడీఎంకేపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర రాజకీయాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, ద్రవిడ సిద్ధాంతాన్ని ఆర్ఎస్ఎస్ ద్వేషిస్తోందని, అదే తమిళనాడుపై పాలన సాధించాలనే ప్రయత్నం చేస్తోందని అన్నారు.ప్రతి రాష్ట్రానికి సొంత స్వరూపం, సంస్కృతి, భాష ఉంటాయని గుర్తుచేసిన ఆయన, ఆ రాష్ట్ర ప్రజలే తమ రాష్ట్రాన్ని పాలించాలి అన్నది కాంగ్రెస్ సిద్ధాంతమని తెలిపారు. బీజేపీ మాత్రం ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకే చరిత్ర అనే విధానాన్ని ముందుకు తీసుకెళ్తోందని రాహుల్ గాంధీ విమర్శించారు. ఇది భారతదేశంలోని విభిన్నతను దెబ్బతీసే ప్రయత్నమని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళనాడు ప్రజలే తమ రాష్ట్రాన్ని పాలించాలని, ఢిల్లీ నుంచి నియంత్రణ ఉండకూడదని స్పష్టం చేశారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభావంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడుపై నియంత్రణ సాధించాలనుకున్నారని ఆరోపించారు. ఆ క్రమంలో ఏఐఏడీఎంకే నాయకుడు పళనిస్వామి ద్వారా రాష్ట్రాన్ని ప్రభావితం చేయాలని ప్రయత్నించారని పేర్కొన్నారు.

**అగ్నికి ఆహుతి చేశారంటూ ఆరోపణలు**

తమిళ భాష, సంస్కృతి, చరిత్రను కాపాడేందుకు డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు కట్టుబడి ఉన్నాయని రాహుల్ గాంధీ అన్నారు. ప్రజల స్వాభిమానాన్ని కాపాడే పోరాటంలో ఈ కూటమి ముందుంటుందని చెప్పారు. అదే సమయంలో, మణిపూర్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మణిపూర్‌లో శాంతియుత పరిస్థితులను బీజేపీ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు.ఒకప్పుడు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని అగ్నికి ఆహుతి చేశారని ఆరోపించారు. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ అక్కడ గృహయుద్ధ వాతావరణం కొనసాగుతోందని అన్నారు. మణిపూర్‌లో ఇటీవల జరిగిన దాడిలో ఐదేళ్ల బాలుడు, ఐదు నెలల శిశువు మృతి చెందడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపిందని తెలిపారు. ఈ ఘటనల అనంతరం అక్కడి పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయని, ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారని చెప్పారు. భద్రతా దళాలు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి టియర్ గ్యాస్, స్మోక్ బాంబులను ఉపయోగించాల్సి వచ్చిందని వివరించారు. మణిపూర్‌లో హింస 2023 మే 3న ప్రారంభమైందని గుర్తుచేసిన రాహుల్ గాంధీ, మెయితీ, కుకీ సముదాయాల మధ్య జరిగిన ఘర్షణలు భారీ నష్టం కలిగించాయని చెప్పారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, ప్రజల నిరాశ్రయత్వం వంటి సమస్యలు తీవ్రంగా పెరిగాయని అన్నారు. ఈ పరిణామాలను తమిళనాడుతో పోల్చుతూ, బీజేపీ దేశంలోని రాష్ట్రాలను ఢిల్లీ నుంచి నియంత్రించాలనే ఉద్దేశంతో పనిచేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. "ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ అధికారాన్ని కైవసం చేసుకుని, రాష్ట్రాలను కేంద్రం నుంచి నడపాలని బీజేపీ ప్రయత్నిస్తోంది" అని అన్నారు. ఏఐఏడీఎంకే గతంలో తమిళనాడులో కీలక పాత్ర పోషించిన పార్టీ అని, ప్రజల అభివృద్ధికి ఎంతో సేవ చేసిందని రాహుల్ గాంధీ గుర్తుచేశారు. అయితే ఇప్పుడు ఆ పార్టీ తన స్వరూపాన్ని కోల్పోయి, బీజేపీ చేతుల్లో ఒక సాధనంగా మారిపోయిందని విమర్శించారు. అవినీతి కారణంగా ఆ పార్టీ నాయకత్వం పూర్తిగా లొంగిపోయిందని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రతి రాష్ట్రానికి సొంత గుర్తింపు ఉండాలని, ఆ గుర్తింపును కాపాడటం చాలా ముఖ్యమని రాహుల్ గాంధీ అన్నారు. బీజేపీ మాత్రం అన్ని సంస్కృతులను ఒకే రూపంలోకి తీసుకురావాలని చూస్తోందని విమర్శించారు. ఇది దేశ ఐక్యతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఏప్రిల్ 23న ఒక్క దశలో పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ప్రధానంగా డీఎంకే ఆధ్వర్యంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ మధ్య పోటీ ఉండనుంది. ఈ కూటమిలో బీజేపీ, పీఎంకే వంటి పార్టీలు భాగస్వామ్యంగా ఉన్నాయి.

# అమెరికాను నమ్మలేం.. రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్

**అమెరికా వెలుతురు ఏప్రిల్ 20 :** అమెరికాతో జరగాల్సిన తదుపరి దశ చర్చల్లో పాల్గొనడంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ సోమవారం స్పష్టం చేసింది. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత చర్యలు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలోనే ఈ వైఖరి తీసుకున్నట్లు తెలిపింది. టెహ్రాన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘేయి ఈ విషయాలు వెల్లడించారు. "తదుపరి చర్చల గురించి మేము ఇంకా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు" అని ఆయన స్పష్టంగా చెప్పారు. దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత, ఫిర్యాదులు ఎదురయ్యాయని బాఘేయి పేర్కొన్నారు. తాజాగా ఆదివారం రాత్రి హర్మూజ్ జలసంధిలో ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేసిందని, ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, దురాక్రమణ చర్య అని ఆరోపించారు. అయితే, అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నించిన ఇరాన్ కార్గో షిప్‌ను అడ్డగించి, స్వాధీనం చేసుకున్నామని ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా చర్యల్లోని ఈ అస్థిరత, చర్చల ప్రక్రియపై తమకున్న అపనమ్మకాన్ని మరింత పెంచుతోందని బాఘేయి అన్నారు. గతంలో అమెరికా రెండుసార్లు దౌత్యానికి ద్రోహం చేసిందని, తమ సార్వభౌమత్వంపై దాడి చేసిందని గుర్తుచేశారు. ఈ అనుభవాలను విస్మరించలేమని, జాతీయ ప్రయోజనాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే భవిష్యత్ మార్గంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కాగా, రేపు (ఏప్రిల్ 21) పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో చర్చలు ఉంటాయని ట్రంప్ చెబుతున్న నేపథ్యంలో, ఇరాన్ తాజా ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# లోయలో పడ్డ బస్సు

**జమ్ముకశ్మీర్ వెలుతురు ఏప్రిల్ 20 :** జమ్ముకశ్మీర్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఉధమ్ జిల్లాలో సోమవారం ఉదయం ప్రయాణికుల బస్సు లోయలోపడి 15 మంది మృతి చెందారు. అనేక మంది గాయపడ్డారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలపై కేంద్రమంత్రి ఆరా తీశారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, రామ్‌నగర్ గ్రామం నుంచి ఉధమ్‌పూర్‌కు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. ఉదయం 10 గంటల సమయంలో కాగోర్ట్ గ్రామం సమీపంలో ఉన్న ఒక ప్రమాదకరమైన మలుపు వద్ద కొండపై నుంచి బస్సు లోయలో పడింది.

సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది మృతి చెందినట్టు గుర్తించినట్లు ఉధమ్‌పుర్ డీఐజీ శివకుమార్ శర్మ తెలిపారు. మరో 20 మందికిపైగా గాయపడ్డారని, ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. అయితే స్థానికులు మాత్రం డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే బస్సు లోయలో పడిందని స్థానికులు అంటున్నారు. బస్సు అతివేగంతో వెళ్లడమే ఈ ప్రమాదానికి కారణమని చెబుతున్నారు.

**రాష్ట్రపతి, మోదీ దిగ్భ్రాంతి..** ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు మరణించిన విషయం తెలుసుకుని తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతు కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన జీవన్ రెడ్డి... కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్

కానీ అసలు గతంలో ఇచ్చిన వాటిని కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ఈరోజు జగిత్యాలకు వస్తున్నారని తెలిసి, నిన్నటి వరకు నిద్రపోయిన రేవంత్ రెడ్డి ఈరోజు మేడిగడ్డకు వచ్చారని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ నిర్మాణ దశలో కుంగిపోతే 8 మంది కార్మికుల శవాలను కూడా వెలికి తీయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

మేడిగడ్డలో రెండు పిల్లర్లు కూలినందుకు ఎంతో రాద్ధాంతం చేశారని, మరి దానిని ఎందుకు బాగు చేయలేదని ప్రశ్నించారు. "నేను ఏదో ఆశించి ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరలేదు" అని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రానికి పట్టిన శని, పీడ విరగడ కావాలని, నాయకత్వ మార్పు కావాలని తాను పార్టీ మారానని చెప్పారు. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో అన్నీ చూశానని అన్నారు.

# నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలు

ఈ కంట్రోల్ రూమ్ కోఆర్డినేటర్లు, నియోజకవర్గస్థాయి కోఆర్డినేటర్లు స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీలు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీలతో సంప్రదింపులు జరిపి కమిటీల నియామకం చేపట్టనున్నారు. వచ్చే ఎన్నికల నాటికి బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ కమిటీలు, కార్యకర్తలతో పార్టీని బలోపేతం చేసేందుకు ఏఐసీసీ ఈ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్‌రావు ఛైర్మన్‌గా టీపీసీసీ ప్రోటోకాల్ సమన్వయ కమిటీని మహేశ్‌గౌడ్ నియమించారు. ఈ కమిటీకి వైస్‌ఛైర్మన్‌గా పార్టీ నేత కిషోర్‌రెడ్డి, కన్వీనర్‌గా ఫుడ్ కమిషన్ ఛైర్మన్ ఎంఏ ఫహీం, సభ్యులుగా పార్టీ నేతలు భానుప్రకాశ్‌రెడ్డి, ప్రసాద్, సూరజ్ తివారి, మహేందర్, అల్లం రాకేశ్‌ను నియమించారు..

## కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తే కథేమిటో అర్థమవుతుంది: టీ పీసీసీ చీఫ్

**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 20:** కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి సభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని ఆరోపించారు. రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు.

జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు. రేవంత్ పోవాలి మార్పు రావాలి అనే హక్కు ఎక్కడిది? జీవన్ రెడ్డికి అంటూ ఆయనపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు..

# ఈ ఎదవలు కేసీఆర్ చావాలంటే ఛస్తాడా..

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20 :** సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు తనపై చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పొద్దున లేస్తే కేసీఆర్ చావాలని అంటున్నారని.. నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావ.. ఏం అనుకుంటున్నావో అని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు తనపై చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పొద్దున లేస్తే కేసీఆర్ చావాలని అంటున్నారని...నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావ.. ఏం అనుకుంటున్నావో అని మండిపడ్డారు. జగిత్యాలలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. ఈ ఎదవలు చావాలంటే కేసీఆర్ ఛస్తాడా అని ప్రశ్నించారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో చేశామని తెలిపారు. చెరువులను బందోబస్తు చేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని మిషన్ కాకతీయ చేపట్టామని పేర్కొన్నారు. రైతులు కూడా ఒక ఉద్యమంలా ఇందులో పాల్గొన్నారు. అక్కడి నుంచి మొదలుపెడితే పదేళ్లలో ఎన్నో చేశామని తెలిపారు.

వట్టి మాటలు, గప్పాలు కొట్టుడు కాకుండా ఎన్నో చేశామని తెలిపారు. ఈ ఐదేళ్లలో మిషన్ భగీరథ కంప్లీట్ చేసి, ప్రతి ఇంటికి నల్లా పెట్టి మంచి నీళ్లు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో నిలబడం, ఓట్లు అడగమని శాసనసభలో నిలబడి చెప్పిన ముఖ్యమంత్రి ఉన్నారా అని అడిగారు. నేను చెప్పి.. ఐదేళ్లలో మిషన్ భగీరథ నీళ్లు తెచ్చి మారుమూల పల్లెల్లకు కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. ఐదేళ్లు మిషన్ భగీరథ నీళ్లు పుష్కలంగా వచ్చాయని తెలిపారు. మరి ఇప్పుడు ఏం రోగం పుట్టిందని ప్రశ్నించారు. నీళ్లు రావాలంటే.. లాగులు పలిగేదాకా సంపాలని సూచించారు. మంచి మాటకు కాకపోతే అంతే చేయాలన్నారు. పొద్దున లేస్తే కేసీఆర్ సావాలని అంటాడని తెలిపారు. ' నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావ.. నా కొడకా ఏం అనుకుంటున్నావో' అని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఒక కథ చెప్పారు. 'ఇళ్లలో ఉట్టి మీద ఎండిపోయిన చేపలు, రొయ్యలు దాచిపెడతారు. ఆ ఉట్టి పిల్లికి అందదు. అందుకే పిల్లి శాపం పెడతది. తాడు తెగాలి.

ఉట్టి పడాలి అని శాపం పెడతది. పిల్లి శాపానికి ఉట్టి పడతదా.. ప్రజల దీవెన, ప్రజల ఆశీర్వాదం ఉండగా.. ఈ ఎదవలు కేసీఆర్ చావాలంటే కేసీఆర్ చస్తాడా ' అని ప్రశ్నించారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు 75 ఏండ్లు వచ్చాయని తెలిపారని కేసీఆర్ అన్నారు. తనకు కూడా 72 ఏళ్లు వచ్చాయి. అని తెలిపారు. ఇక్కడ దరిద్రం పోయేదాకా, టాప్ టు బాటమ్ అన్ని వర్గాల వారు.. ఇది మా తెలంగాణ, మేం గర్వంగా బతుకుతాం.. మేం సంతోషంగా బతుకుతామని అన్ని వర్గాల ప్రజలు తలెత్తుకుని చెప్పేదాకా మనం సేవ చేయాల్సిందేనని అన్నారు.

చివరి శ్వాస దాకా తెలంగాణకు సేవ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. 75 ఏళ్లు వచ్చాయంటే నడవడదని జీవన్ రెడ్డిని ఉద్దేశించి కేసీఆర్ అన్నారు. మీకు ఇప్పుడు 50 ఏళ్లే.. ఇప్పుడు మీ వయసు 25 ఏళ్లు తగ్గిపోయిందని అన్నారు. యువకునిలా, అంతటి ఉత్సాహంతో ముందుకు దూసుకుపోదామని సూచించారు.

## 20 నెలలు నా ఉసురు పోసుకున్నారు.. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో జీవన్ రెడ్డి భావోద్వేగం

చేరారు. కేసీఆర్ గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. నా ప్రజా జీవితంలో ఇది ఒక మలుపుగా భావిస్తున్నానని రెడ్డి తెలిపారు. మీ అందరి అండదండలతో ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చూపెట్టిన వివక్షతో బీఆర్ఎస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. నేనేదో ఆశించి పార్టీ మారలేదని స్పష్టం చేశారు. నాలుగు దశాబ్దాల్లో ఎన్నో పదవులు చూశానని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని వీడాలని ఉద్దేశంతోనే పార్టీలో చేరానని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సందర్భంలోనే కేసీఆర్ తనను పార్టీలోకి ఆహ్వానించారని జీవన్ రెడ్డి తెలిపారు. కానీ క్రమశిక్ష కలిగిన వ్యక్తిగా కాంగ్రెస్‌లోనే కొనసాగానని పేర్కొన్నారు. ఉద్యమ రథసారథిగా కేసీఆర్ తెలంగాణ సాధించారని అన్నారు. అలాంటి వ్యక్తితో పనిచేసే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ రైతుబంధు ప్రవేశపెట్టారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టిందని అన్నారు. కేసీఆర్ కల్యాణలక్ష్మీ పేరుతో రూ. లక్ష ఆర్థిక సాయం చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారని గుర్తుచేశారు. కానీ ఉన్న పథకాన్నే ఊడగొట్టే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని తెలిపారు. బోర్నపల్లి నిర్మాణానికి రూ. 70 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాను చేసిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. కేసీఆర్ జగిత్యాలకు మెడికల్ కాలేజీ ఇచ్చారని తెలిపారు. వైద్య సేవలను విస్తరించారని పేర్కొన్నారు. గురుకుల ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేశారని చెప్పారు. గిరిజనులకు రిజర్వేషన్లను కూడా పెంచారని అన్నారు.

## భారత్‌లో తొలి వ్యాక్సిన్‌కు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 20:** దేశవ్యాప్తంగా ప్రజలను భయపెడుతున్న డెంగీ మహమ్మారి నివారణ దిశగా భారత్ ఒక చారిత్రక అడుగు వేసింది. దేశంలోనే మొట్టమొదటి డెంగీ వ్యాక్సిన్ 'క్యూడెంగా' (TAK-003) అత్యవసర వినియోగానికి డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (DCGI) పరిధిలోని నిపుణుల కమిటీ (SEC) ఆమోదం తెలిపింది. ఈ సిఫార్సుతో వ్యాక్సిన్ త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానుంది. జపాన్‌కు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ 'తకేడా' ఈ టీకాను అభివృద్ధి చేసింది. డెంగీలోని నాలుగు రకాల వైరస్‌లపై (DENV-1 నుంచి DENV-4) ఇది సమర్థంగా పనిచేస్తుంది. 4 నుంచి 60 సంవత్సరాల వయసున్న ఈ టీకా తీసుకోవచ్చు. మూడు నెలల వ్యవధిలో రెండు డోసులుగా దీన్ని అందిస్తారు. గతంలో డెంగీ సోకినవారు, సోకనివారు కూడా ఎలాంటి ముందస్తు పరీక్షలు లేకుండానే ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చని నిపుణులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'మేడ్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా, ఈ వ్యాక్సిన్‌ను హైదరాబాద్‌కు చెందిన బయోలాజికల్ ఇ సంస్థలో ఉత్పత్తి చేయనున్నారు. ఇందుకోసం తకేడా సంస్థతో ఒప్పందం కుదిరింది. 2030 నాటికి ఏటా 5 కోట్ల డోసులు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశీయంగా ఉత్పత్తి కావడం వల్ల టీకా ధర తగ్గి, సామాన్యులకు వేగంగా అందుబాటులోకి వస్తుంది. గత కొన్నేళ్లుగా భారత్‌లో డెంగీ కేసులు భారీగా పెరుగుతున్నాయి. 2023, 2024లో ఏటా 2.3 లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో క్యూడెంగా వ్యాక్సిన్ రాక ప్రజలకు పెను ఊరట కల్పించనుంది.

# పర్యాటక ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి



**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 20:** రాష్ట్రంలో చేపట్టిన పర్యాటక ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రాయోజిత, ప్రభుత్వ ప్రవేట్ భాగస్వామ్యం (పిపిపి) విధానంలోను ఇప్పటికే చేపట్టిన, ప్రతిపాదించిన పర్యాటక ప్రాజెక్టులను త్వరిత గతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. సోమవారం హిమాయత్ నగర్ లోని పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో టీజీటీడీసీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి ఆయన పర్యాటకశాఖపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో వివిధ పర్యాటక ప్రాజెక్టుల్లో జరుగుతున్న పనుల ప్రగతి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. అంతేగాక వివిధ పర్యాటక ప్రాజెక్టులను ఎప్పటి లోగా పనులు ప్రారంభించి ఎప్పటికి లోగా పూర్తి చేసేది నెలవారీ టైం లైన్ వివరాలను తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆద్వర్యంలో ఆయా జిల్లాల్లో రూ. 274.93 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనుల పురోగతిని జిల్లా వారీగా అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుత పర్యాటక ప్రాజెక్టుల స్థితిగతులు, కొత్త ప్రాజెక్టులకు డీపీఆర్ (DPR)ల తయారీ, నూతన కాటేజీల నిర్మాణం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన స్వదేశీ దర్శన్, ప్రసాద్, సాస్కి, సీడీబీడీ ద్వారా చేపట్టిన పనులు- నిధుల విడుదల, 6 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల (రూూం - ఆధ్యాత్మికం, వారసత్వం, ఎకో-వెల్నెస్, హస్తకళలు, జల, బౌద్ధ సర్క్యూట్లు) కోసం సమగ్ర మాస్టర్ ప్లాన్‌ల రూప కల్పన, నాగార్జున సాగర్, రామప్ప-వరంగల్, యాదగిరిగుట్ట-పోచంపల్లి, సోమశిల-ఆలంపూర్ ప్రాంతాలకు సంబంధించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్, కొత్త బోటింగ్ యూనిట్ల ప్రతిపాదనలు, గిరిజన పర్యాటకం, హరిత హోటల్స్ నిర్వహణ- మరమ్మత్తులు, హౌస్ బోట్లు, కల్చరల్ టూరిజం, రవాణా సౌకర్యం, మౌలిక వసతుల కల్పన, తదితర అంశాలపై మంత్రి జూపల్లి అధికారులతో చర్చించారు. రామప్ప ఆలయ సమీపంలోని అనువైన ప్రాంతంలో అదనపు కాటేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైన చోట సాంప్రదాయ బోట్ ల స్థానంలో ఆధునాతన బోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని, సోమశిలలో అదనపు బోటును కూడా అందుబాలోకి తీసుకురావాలని సూచించారు. ఎత్తైన ప్రాంతాల్లో, అనువైన వాటర్ బాడీస్ వద్ద రష్యా, చైనా వంటి దేశాల్లో ఉన్న క్యాంటీ లివర్ వ్యూ పాయింట్స్ (గ్లాస్ స్ట్రక్చర్స్) ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. వారసత్వ సంపదను సంరక్షించడంతో పాటు పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. తద్వారా పర్యాటకుల సంఖ్య పెరిగి ఆదాయం సమకూరుతుందని తెలిపారు. చారిత్రక కట్టడాల పునరుద్ధరణ, మరమ్మతుల కోసం అవసరమైతే పర్యాటక శాఖ నుంచి నిధులు మంజూరు అయ్యేలా చూస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటికే చేపట్టిన పలు పర్యాటక ప్రాజెక్టులతో పాటు ప్రతిపాదిత ప్రాజెక్టులను సహితం సకాలంలో పనులు చేపట్టి నిర్ధిష్ట గడువు ప్రకారం పూర్తి చేసి ప్రజలకు ముఖ్యంగా పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా పర్యాటక ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి పర్యాటక ప్రాజెక్టును గడువు లోగా పూర్తి చేసేందుకు వీలుగా ఒక టైం లైన్ పెట్టి ఆప్రకారం పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. 2047 నాటికి రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సీయం ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని, విస్తృత ప్రచారం కల్పించి మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని మంత్రి అధికారులకు దిశానిర్ధేశం చేశారు. పర్యాటక రంగాన్ని తీర్చిదిద్దుతూ, పెట్టుబడులను ఆకర్షించేందుకు అనుకూల వాతావరణం సృష్టించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక రాష్ట్రంగా తెలంగాణను అభివృద్ధి చేసేందుకు అనేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వివరించారు.

దేశ వ్యాప్తంగా టూరిజం అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉండాలనేది తమ టార్గెట్ అని పేర్కొన్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో కళా ప్రదర్శనలు నిర్వహించేందుకు హంపీ థియేటర్లు నిర్మించాలని, తద్వారా స్థానిక కళాకారులకు జీవనోపాధి లభిస్తుందని చెప్పారు. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయడం.. సరైన నిర్వహణకు చర్యలు చేపట్టాలని, పర్యాటకుల భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించడం వంటి చర్యలు తీసుకోవడంతో పాటు పర్యాటక రంగం విస్తరణకు కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో టీజీటీడీసీ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, స్పెషల్ సీఎస్ వాణి ప్రసాద్, ఎండీ గౌతమి, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక పర్యాటక ప్రాంతాలు (STAs)**

**ఆధ్యాత్మికం (Spiritual)**

1. యాదగిరిగుట్ట
2. భద్రాచలం
3. బాసర
4. వేములవాడ
5. ఆలంపూర్ - సోమశిల
6. రామప్ప
7. కాళేశ్వరం
8. మెదక్

**వారసత్వం (Heritage)**

1. వరంగల్
2. నల్గొండ
3. పాలకుర్తి
4. కరీంనగర్
5. చార్మినార్ క్లస్టర్
6. హైదరాబాద్ - రంగారెడ్డి - మేడ్చల్ క్లస్టర్

**ఎకో-వెల్నెస్ (Eco-Wellness)**

1. సిద్దిపేట
2. నల్లమల సర్క్యూట్
3. శ్రీరామ్ సాగర్
4. జన్నారం
5. గిరిజన (ట్రైబల్) సర్క్యూట్
6. నాగార్జున సాగర్
7. వికారాబాద్
8. మహబూబ్ నగర్

**హస్తకళలు (Crafts)**

1. పోచంపల్లి
2. నారాయణపేట
3. గద్వాల - కొత్తకోట

**జల సర్క్యూట్లు (Water Circuits)**

a. కొరటికల్
b. కుంటాల
c. పొచ్చెర
d. గాయత్రి

**బౌద్ధ సర్క్యూట్లు (Buddhist Circuits)**

a. కొండాపూర్
b. ధూళికట్ట
c. కారుకొండ
d. నేలకొండపల్లి
e. బుద్ధవనం
f. ఫణిగిరి
g. గాజులబండ

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు...

- మహిళా రిజర్వేషన్ల ముసుగులో 'దక్షిణాది'పై నయా దాడి
- బిజెపి కుట్రలను తిప్పి కొట్టిన ఇండియా కూటమి..
- డా. రేఖ బోయలపల్లి..

**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 20, 2026:** మహిళా సాధికారత పేరుతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ సమాఖ్య స్ఫూర్తిని, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ఉనికిని ఖూనీ చేసేందుకు ప్రయత్నిస్తోందని అఖిల భారత మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ రేఖ బోయలపల్లి ధ్వజమెత్తారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెట్టాలని చూస్తున్న బిజెపి ద్వంద్వ నీతిని ఆమె తీవ్రంగా ఎండగట్టారు.

**కాంగ్రెస్ ఎప్పుడూ రిజర్వేషన్ల పక్షమే!**

ప్రధాని మోదీ చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని డాక్టర్ రేఖ స్పష్టం చేశారు. "మహిళా రిజర్వేషన్ల బిల్లును 2010లోనే రాజ్యసభలో ఆమోదింపజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. మేము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు, కానీ బిజెపి ప్రవేశపెట్టిన 'విషపూరితమైన' నిబంధనలకు మాత్రమే వ్యతిరేకం.

ఓబీసీ మహిళలకు కోటా లేకుండా, జనాభా గణన పేరుతో కాలయాపన చేస్తూ మహిళలను మోసం చేయాలని చూస్తున్న బిజెపి తీరును మేము నిరసిస్తున్నాము," అని ఆమె పేర్కొన్నారు.

**543 నుండి 816 సీట్లు: దక్షిణాది గొంతు నొక్కేందుకేనా?**

ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను దాదాపు 816 లేదా అంతకంటే ఎక్కువ పెంచాలనే ప్రతిపాదన వెనుక ఒక ప్రమాదకరమైన రాజకీయ వ్యూహం దాగి ఉందని ఆమె ఆరోపించారు.



**దక్షిణాదికి అన్యాయం:**

జనాభా నియంత్రణలో ముందున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లను పెంచడం ద్వారా ఢిల్లీ పీఠంపై శాశ్వత ఆధిపత్యం సాధించాలని బిజెపి చూస్తోంది.

**రాజకీయ కుట్ర:**

మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలంటే తప్పనిసరిగా 'డీలిమిటేషన్' జరగాలనే నిబంధన పెట్టడం వెనుక అసలు ఉద్దేశ్యం దక్షిణాది రాష్ట్రాల రాజకీయ గొంతును పార్లమెంటులో వినపడకుండా చేయడమేనని ఆమె విమర్శించారు.

**ఇండియా (INDIA) కూటమి విజయం-ఢిల్లీ ఉలిక్కిపడింది!**

ఇటీవల పార్లమెంటులో (ఏప్రిల్ 17, 2026) మహిళా రిజర్వేషన్ మరియు డీలిమిటేషన్ బిల్లుకు తగిన మెజారిటీ రాకుండా అడ్డుకోవడంలో ఇండియా కూటమి సాధించిన విజయం చారిత్రాత్మకమని డాక్టర్ రేఖ అభివర్ణించారు. "బిజెపి తీసుకువచ్చిన ఈ విభజన బిల్లును ఇండియా కూటమి ఐక్యంగా ఎదిరించింది. ఢిల్లీలోని పాలకుల అహంకారాన్ని దించి, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడినందుకు ఇండియా కూటమి నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు. దక్షిణాది రాష్ట్రాల హక్కుల కోసం మేము చేస్తున్న పోరాటం ఢిల్లీ కోటలను సైతం గడగడలాడించింది."

**మా డిమాండ్ ఒక్కటే!**

నిజంగా మహిళా రిజర్వేషన్లపై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే, డీలిమిటేషన్ మరియు జనాభా గణన వంటి సాకులు చెప్పకుండా, ప్రస్తుతం ఉన్న 543 సీట్లలోనే తక్షణమే 33% రిజర్వేషన్లను అమలు చేయాలని డాక్టర్ రేఖ డిమాండ్ చేశారు. "మహిళల ఓట్లు కావాలి కానీ, మహిళలకు అధికారం ఇవ్వడంలో మాత్రం కుట్రలు చేస్తారా?" అని ఆమె ప్రధాని మోదీని నిలదీశారు.

బిజెపి చేస్తున్న అబద్ధపు ప్రచారాలను నమ్మవద్దని, మహిళా హక్కుల కోసం మరియు దక్షిణాది రాష్ట్రాల ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని ఆమె ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు వర్ధన్ రాజీనామా చేయాలి.

**కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాస రావు.**




**విజయవాడ వెలుతురు ఏప్రిల్ 20:** ఆర్టిస్టు అసోసియేషన్ సభ్యులుగా ఉన్న ప్రకాష్ రాజ్ హిందూ ధర్మాన్ని, శ్రీరాముడు, లక్ష్మణులను అవమానం చేస్తే, ఎందుకు సస్పెండ్ చేయలేదు అని "మా" అధ్యక్షుడు మంచు విష్ణుని శ్రీనివాసరావు ప్రశ్నించారు. గతంలో చిరంజీవి, బాలకృష్ణ, పవన్ కల్యాణ్ లపై జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వాళ్ళ చిత్రాల విడుదలకు ముందు డ్రగ్స్ టెస్టులు చేయించాలని, లేకుంటే వారు నటించిన సినిమాలను అడ్డుకుంటామని హెచ్చరించారు అని, అయినా "మా" అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు మౌనంగా ఉండడం సిగ్గు చేటు అని, వెంటనే మంచు విష్ణు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సినీ కళాకారుల ఆత్మ గౌరవాన్ని కాపాడలేని కాలక్షేపపు "మా" సంఘం యెందుకు అని ప్రశ్నించారు.




నారాయణపేట్ జిల్లా మక్తల్ మునిసిపాలిటీలో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి ఎరుకల మహదేవప్ప గారి అనుమానాస్పద మృతి ప్రజాస్వామ్యానికి మచ్చ. కాంగ్రెస్ పార్టీ కుట్రలు, అధికార దుర్వినియోగం, అక్కడ ఉన్న రాష్ట్ర మంత్రిగారి భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు జరిగినా బీజేపీ కార్యకర్తల సంకల్పం ముందు అవన్నీ తలవంచాయి! మహదేవప్ప గారి త్యాగాన్ని వృథా కానీయకుండా, ఆయన భార్య సత్యమ్మ గారిని గెలిపించడం ద్వారా మక్తల్ ప్రజలు నిజమైన తీర్పు ఇచ్చారు. ఇది సాధారణ విజయం కాదు ఇది బీజేపీపై ప్రజల అచంచల విశ్వాసానికి నిదర్శనం ఇది కాంగ్రెస్ అహంకారానికి గట్టి సమాధానం బీజేపీ కార్యకర్తల త్యాగం, పట్టుదలకు హృదయపూర్వక వందనాలు.

## సంపాదకీయం..



### ఆది శంకరాచార్యులు

# జయంతి

**ప్రాముఖ్యత (21 ఏప్రిల్ )**

**ప్రసన్న కుమార్ శర్మ పీసీసీ జనరల్ సెక్రటరీ**

ఆదిశంకరాచార్యులు భారతదేశంలోని అత్యంత ప్రభావశీలమైన ఆధ్యాత్మిక గురువులలో ఒకరు. ఆయన జయంతి (సాధారణంగా వైశాఖ శుద్ధ పంచమి) రోజున దేశవ్యాప్తంగా భక్తులు ఆయనను స్మరించుకుంటారు.

**జననం & జీవితం**

**జననం :** కేరళలోని కళడి గ్రామంలో

**తల్లిదండ్రులు :** శివగురు, ఆర్యాంబ

- చిన్న వయసులోనే సంస్కృతంలో ప్రావీణ్యం సంపాదించారు.

**గురువు :** గోవింద భగవత్పాదులు

- చాలా తక్కువ కాలంలోనే (సుమారు 32 సంవత్సరాలు) అద్భుతమైన ఆధ్యాత్మిక సేవ చేశారు

**అద్వైత సిద్ధాంతం (Advaita Philosophy)**

- ఆదిశంకరాచార్యులు ప్రసిద్ధిచెందిన సిద్ధాంతం:

**అద్వైతం (అద్వితీయత)**

- "బ్రహ్మ సత్యం, జగత్ మిథ్యా" అనే భావన
- జీవాత్మ & పరమాత్మ ఒకటే అని బోధించారు
- మాయ (భ్రమ) వల్లే మనం భిన్నత్వాన్ని చూస్తామని చెప్పారు

ఈ సిద్ధాంతం వేదాంతం లో అత్యంత ముఖ్యమైనది.

సనాతన ధర్మ ప్రచారం

**ఆదిశంకరాచార్యులు భారతదేశమంతా పాదయాత్ర చేసి:**

- వేదాలు, ఉపనిషత్తుల సారాంశాన్ని ప్రజలకు చేరవేశారు
- భక్తి, జ్ఞానం, కర్మ మార్గాలను సమన్వయం చేశారు
- హిందూ ధర్మాన్ని ఒకే తాటిపైకి తెచ్చారు

**నాలుగు పీఠాల స్థాపన**

**దేశం నాలుగు దిక్కులలో మఠాలను స్థాపించారు:**

1. శృంగేరి శారదా పీఠం (దక్షిణం)
2. ద్వారకా శారదా పీఠం (పడమర)
3. జ్యోతిర్మఠం (ఉత్తరం)
4. గోవర్ధన మఠం (తూర్పు)

# శూద్రుడికి అందని విజయం

## కర్ణుడి ప్రతిభను అడ్డుకున్న సామాజిక సంకెళ్లు

మహాభారతం కేవలం ఒక కావ్యం కాదు, అది మానవ నైపుణ్యానికి, దైవ వ్యూహానికి మరియు విధి వైచిత్రియానికి నిలయం. ఈ ఇతిహాసంలో అత్యంత ఉత్కంఠభరితమైన ఘట్టాలలో 'ద్రౌపది స్వయంవరం' అగ్రస్థానంలో నిలుస్తుంది. పాంచాల దేశాధిపతి ద్రుపదుడు తన గారాబాల పుత్రిక కృష్ణ (ద్రౌపది) కోసం ఏర్పాటు చేసిన ఈ స్వయంవరం ఒక సామాన్య వివాహ వేడుక కాదు. అది ప్రపంచంలోని మేటి వీరుల శౌర్య పరాక్రమాలకు, ఏకాగ్రతకు మరియు శస్త్రవిద్యకు జరిగిన అగ్నిపరీక్ష. ఈ వేదికపై జరిగిన సంఘటనలు, ముఖ్యంగా కర్ణుడు మత్స్యయంత్రాన్ని ఎందుకు కొట్టలేకపోయాడు అనే అంశం కొన్ని శతాబ్దాలుగా సాహితీవేత్తల మధ్య, పండితుల మధ్య ఒక అపరిష్కృత ప్రశ్నగా మిగిలిపోయింది. ఆ రోజు పాంచాల రాజధానిలో అసలు ఏం జరిగింది? అది కేవలం ఒక విఫల యత్నమా లేక శ్రీకృష్ణుడి సృష్టించిన ఒక చదరంగ వ్యూహమా? ఈ వ్యాసంలో ఆ మర్మాలను లోతుగా అన్వేషిద్దాం. మొదటగా, ద్రుపదుడు ఏర్పాటు చేసిన ఆ మత్స్యయంత్రం గురించి అర్థం చేసుకోవాలి. అది సాదాసీదా లక్ష్యం కాదు. ఒక భారీ జల కుంభం (నీటి తొట్టె) పైన, ఆకాశంలో వేగంగా తిరిగే ఒక యంత్రాన్ని అమర్చారు. ఆ యంత్రానికి ఒక చేప బొమ్మ ఉంటుంది. పోటీలో పాల్గొనే వీరుడు నేరుగా ఆ చేపను చూడకూడదు. కేవలం కింద ఉన్న నీటి తొట్టెలో కనిపిస్తున్న ఆ చేప నీడను (ప్రతిబింబాన్ని) చూస్తూ, పైన వేగంగా తిరుగుతున్న చేప కన్నును బాణంతో కొట్టాలి.ఇది కేవలం ధనుర్విద్య మాత్రమే కాదు, దీనికి క్లిష్టమైన గణితశాస్త్ర అవగాహన, కాంతి పరావర్తన సూత్రాల పరిజ్ఞానం మరియు అచంచలమైన ఏకాగ్రత అవసరం. ఈ పరీక్షను ద్రోణాచార్యుడు కేవలం అర్జునుని లక్ష్యంగా చేసుకుని రూపొందించాడని కొందరి వాదన. ఎందుకంటే, అర్జునుడు తన గురువు వద్ద నేర్చుకున్న విద్యలలో నీడను చూసి గురి తప్పకుండా కొట్టడం అత్యంత రహస్యమైనది. కానీ, ప్రపంచం గర్వించదగ్గ మహావీరుడు కర్ణుడు ఈ పరీక్షలో ఎందుకు విఫలమయ్యాడు? లేక అతనికి అవకాశం ఇవ్వలేదా?కర్ణుడిని తక్కువ అంచనా వేయడం అంటే సూర్యుని ప్రకాశాన్ని తక్కువ అంచనా వేయడమే. కర్ణుడు భార్గవ రాముడి (పరశురాముడి) ప్రత్యక్ష శిష్యుడు. అర్జునుడికి ద్రోణుడు అస్త్రవిద్య నేర్పితే, కర్ణుడు ఆ విద్యను తన నిరంతర సాధనతో, కఠోర శ్రమతో సాధించాడు. కురుసభలో జరిగిన ఆయుధ ప్రదర్శనలో అర్జునుడు చేసిన ప్రతి అద్భుతాన్ని కర్ణుడు చేసి చూపించాడు. ద్రోణాచార్యుడే కర్ణుని వేగాన్ని చూసి ఆశ్చర్యపోయిన సందర్భాలు ఉన్నాయి.



మత్స్యయంత్రం వంటి లక్ష్యాన్ని ఛేదించడం కర్ణుడికి అసాధ్యమైన పని కాదు. నిజానికి, యుద్ధ విద్యలలో కర్ణుడు అర్జునుడితో సమానంగా లేదా కొన్ని సందర్భాల్లో అంతకంటే మిన్నగా ప్రకాశించాడు. మరి అంతటి మేటి విలుకాడు ఆ రోజు స్వయంవర వేదికపై ఎందుకు వెనుకడుగు వేశాడు? దీనికి సమాధానం శౌర్యంలో లేదు, సామాజిక వివక్షలో మరియు దైవ నిర్ణయంలో ఉంది.వ్యాస ప్రోక్త మహాభారతం ప్రకారం, కర్ణుడు విల్లు అందుకుని, నారి సంధించి, బాణాన్ని వదలబోయే తరుణంలో ద్రౌపది జోక్యం చేసుకుంది. నేను సూతపుత్రుని వివాహం చేసుకోను (నాహం సూతం వరామి) అని ఆమె బహిరంగంగా ప్రకటించింది. ఒక రాజకుమారి అందరి ముందూ అలా అనడం కర్ణుని ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది. ఆ మాట విన్న కర్ణుడు ఒక్క క్షణం దిగ్భ్రాంతి చెందాడు. అవమానంతో అతని ముఖం కందిపోయింది. ధనస్సును కింద పెట్టి, సూర్యుని వైపు ఒకసారి చూసి, నిశ్శబ్దంగా వెనుదిరిగాడు.కానీ ఇక్కడ మనం ఆలోచించవలసిన విషయం ఒకటి ఉంది. ద్రౌపది అంత కఠినంగా ఎందుకు మాట్లాడింది? ఆమెకు కర్ణుడి వ్యక్తిత్వం గురించి తెలియదా? లేక ఆమె మనసును ఎవరైనా ప్రభావితం చేశారా? సరిగ్గా ఇక్కడే కృష్ణుడి పాత్ర ప్రవేశిస్తుంది.స్వయంవర వేదికపై శ్రీకృష్ణుడు ఒక ప్రేక్షకునిగా కూర్చున్నప్పటికీ, అక్కడి ప్రతి కదలిక ఆయన నియంత్రణలోనే ఉంది. పాండవులు వారణావతంలోని లాక్షాగృహ దహనంలో చనిపోయారని ప్రపంచం నమ్ముతున్న తరుణంలో, వారు బ్రాహ్మణ వేషంలో అక్కడ ఉన్నారని గుర్తించిన ఏకైక వ్యక్తి కృష్ణుడు.కృష్ణుడికి తెలుసు, ఒకవేళ కర్ణుడు మత్స్యయంత్రాన్ని కొడితే, ద్రౌపది అతనికి దక్కుతుంది. కర్ణుడు ద్రౌపదిని వివాహం చేసుకుంటే, అతను కౌరవ పక్షం నుండి పాండవ పక్షానికి వచ్చే అవకాశం ఉంటుంది (ఎందుకంటే ద్రౌపది తండ్రి ద్రుపదుడు పాండవుల పక్షపాతి). కానీ, కృష్ణుడి ప్రణాళిక ప్రకారం మహాభారత యుద్ధం జరగాలి, భూభారం తగ్గాలి. కర్ణుడు పాండవులతో కలిస్తే దుర్యోధనుడు బలహీనపడతాడు, యుద్ధం సంభవించకపోవచ్చు లేదా దాని స్వరూపం మారిపోవచ్చు.అందుకే, ద్రౌపది కర్ణుడిని నిరాకరించేలా కృష్ణుడు ఆమెకు ముందే ఏదైనా సంకేతం ఇచ్చి ఉంటాడని విశ్లేషకులు భావిస్తారు. నీవు పుట్టింది ధర్మ స్థాపన కోసం, నీ భర్తలు ఐదుగురు ఇంద్రాంశ సంభూతులు కావాలి అని కృష్ణుడు ద్రౌపదికి పరోక్షంగా బోధించి ఉండవచ్చు. కర్ణుడు గొప్పవాడే కావచ్చు, కానీ అతను అధర్మ పక్షాన ఉన్న దుర్యోధనుడి నీడలో ఉన్నాడు. అందుకే కృష్ణుడు కర్ణుడి మార్గాన్ని అక్కడ అడ్డుకున్నాడు. స్వయంవరంలో జరిగిన ఈ అవమానం కర్ణుని జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. అంతకుముందు వరకు అతనికి పాండవులపై కేవలం పోటీ తత్వం మాత్రమే ఉండేది. కానీ ద్రౌపది తిరస్కారం తర్వాత, అది తీవ్రమైన కక్షగా మారింది. ఆ అవమాన భారమే అతన్ని దుర్యోధనుడికి మరింత దగ్గర చేసింది. ఈ సంఘటన జరగకపోయి ఉంటే, కర్ణుడు పాండవుల వైపు నిలిచి ఉండేవాడేమో! కానీ విధి విచిత్రమైనది. కృష్ణుడు తలచిన ధర్మం నెరవేరాలంటే కర్ణుడు శత్రుపక్షంలోనే ఉండాలి.మత్స్యయంత్రం ఘట్టం కేవలం ఒక పెళ్ళికి సంబంధించిన విషయం కాదు. అది కురుక్షేత్ర యుద్ధానికి వేసిన పునాది. కర్ణుడు ఆ రోజు ఓడిపోలేదు, విధి చేతిలో బంధీ అయ్యాడు. ఒకవేళ ద్రౌపది ఆ మాట అనకపోయి ఉంటే, కర్ణుడు తప్పకుండా ఆ యంత్రాన్ని కొట్టి ఉండేవాడు. అప్పుడు మహాభారత కథనం మనం చదువుతున్న దానికి భిన్నంగా ఉండేది.మత్స్యయంత్ర ఘట్టం మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుంది. ఒక వ్యక్తి ఎంతటి ప్రతిభావంతుడైనా, శౌర్యవంతుడైనా, కాలం మరియు దైవ నిర్ణయం అనుకూలించకపోతే విజయం లభించదు. కర్ణుడు శౌర్యంలో అర్జునుడికి ఏమాత్రం తీసిపోని వాడు. కానీ, అర్జునుడి వెనుక కృష్ణుడు ఉన్నాడు. కర్ణుడి వెనుక కేవలం అతని కర్మ మరియు విధి ఉన్నాయి.ద్రౌపది స్వయంవరంలో కర్ణుడు విఫలం కాలేదు, కానీ ధర్మ నిర్వహణ కోసం కృష్ణుడు సృష్టించిన వ్యూహంలో భాగంగా అతను పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. కర్ణుడు సూతపుత్రుడు కావచ్చు, కానీ అతని వ్యక్తిత్వం, ఆ అవమానాన్ని భరించిన తీరు, ఆపై అతను చూపిన పరాక్రమం అతన్ని చరిత్రలో అజరామరంగా నిలబెట్టాయి.ఈ మత్స్యయంత్ర వృత్తాంతం మనకు చెప్పేది ఏమిటంటే విజయం కేవలం బాణం వేయడంలో లేదు, అది ఏ సమయంలో, ఎవరి కోసం, ఏ లక్ష్యం కోసం వేయాలనే విజ్ఞతలో ఉంది. కృష్ణుడు ఆ విజ్ఞతను ఉపయోగించి లోక కల్యాణం కోసం కర్ణుని ఆపాడు. కర్ణుడు తన ప్రతిజ్ఞకు కట్టుబడి, అవమానాన్ని భరిస్తూనే తన వీరత్వాన్ని చాటుకున్నాడు. మహాభారతంలోని ఈ మలుపు మానవ చరిత్రలోనే అత్యంత లోతైన మరియు ఉద్వేగభరితమైన ఘట్టంగా నిలిచిపోతుంది. ప్రతి ఓటమి వెనుక ఒక పెద్ద ప్రణాళిక ఉంటుందని, కర్ణుడి జీవితం మనకు గుర్తుచేస్తుంది. ఓటమి ఎప్పుడూ వ్యక్తిత్వానికి కొలమానం కాదు, అది కేవలం ఒక కాల పరీక్ష మాత్రమే.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# మేధావులారా.. డీలిమిటేషన్, మహిళా బిల్లుపై పెదవి విప్పండి

- మీ మౌనం సమాజానికి అరిష్టం
- సీట్లు పెంచితే దక్షిణాదికి జరిగే ప్రయోజనాలను వివరించండి
- కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టండి
- మహిళా రిజర్వేషన్లు అంబేద్కర్ ఆలోచనల్లో భాగమే
- మహిళా రిజర్వేషన్లను అడ్డుకుని కాంగ్రెస్ కూటమి తీరని ద్రోహం చేసింది
- సోనియా, ప్రియాంక, డింపుల్, కనిమోళి, సుప్రియాలకు పదవులిస్తేనే మహిళలకు న్యాయం జరిగినట్లా?
- సాధారణ మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టకూడదా?
- కాంగ్రెస్ కూటమిపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్‌లో మేధావుల సదస్సులో పాల్గొన్న బండి సంజయ్

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 20 :** డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లు అమలైతే సమాజానికి జరిగే ప్రయోజనాలపై మేధావులు పెదవి విప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మేధావుల మౌనం సమాజానికి అరిష్టమని ఆందోళన వ్యక్తం చేశారు. "మేధావులకు రాజకీయాలతో పనిలేదు. వ్యక్తులతో పనిలేదు. సమాజంలో తప్పు జరిగితే ఇది తప్పు అని చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉంది. మంచి పనులు చేస్తే సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత కూడా మీపై ఉంది. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులపై మేధావి వర్గం మౌనం వహించడం, పక్షపాత ధోరణి అవలంబించడం సరికాదు."అని అన్నారు. సమాజంలో జరిగే మంచి చెడులపై, పాలకుల నిర్ణయాలపై అంబేద్కర్ నిష్కర్షగా అభిప్రాయాలను చెప్పేవారని గుర్తు చేశారు. జాఝునంలో అంబేద్కర్ వారసులైన మీరు అందుకు భిన్నంగా మౌనం వహించడం సమాజానికి ఏమాత్రం మంచిది కాదని హితవు పలికారు. "ఇకనైనా మౌనం వీడండి. తప్పును తప్పుగా చెప్పండి. ఆ బిల్లులతో మహిళలకు, సమాజానికి మంచి జరుగుతుందని భావిస్తే మీడియా, సోషల్ మీడియా, సదస్సులు, సమావేశాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లండి. అంబేద్కర్ కోరుకున్నట్లుగా అట్టడుగునున్న వర్గాలందరికీ ఆర్థిక, సామాజిక సమానత్వం ం రాజకీయ స్వేచ్ఛ హక్కులు దక్కేందుకు మీ వంతు సహకారం అందించండి. వాటి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న మోదీ సర్కార్ కు అండగా నిలవాలని చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్నా."అని పిలుపునిచ్చారు. రాజ్యాంగ రూపకర్త, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కరీంనగర్ లోని శుభమంగళ కన్వెన్షన్ లో సోమవారం రోజున సాయంత్రం నిర్వహించిన "మేధావుల సదస్సు"లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు సోమిడి వేణు, కార్పొరేటర్లు గుగ్గిళ్ల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేధావులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. ఏమన్నారంటే....

అంబేద్కర్ బీజేపీ నాయకుడు కాదు. అయినా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను, ఆయన ఆలోచనా విధానాలను, ఆశయాలను గల్లీగల్లీకి తీసుకెళ్లాలని బీజేపీ ఎందుకు అనుకుంటోంది? ఎందుకంటే అణగారిన వర్గాల ప్రజల వెలుగు రేఖ అంబేద్కర్... అంటరానితనాన్ని పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటివేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వ స్వాన్ని ధారపోసిన మేధావి. భారత ప్రజా స్వామ్య నికి దిక్సూచి. అలుపెరగని పోరాటానికి మరో రూపం. సమాజంలోని అట్టడుగు వర్గాల సమానత్వ ం, స్వేచ్ఛ, హక్కులకు సజీవ స్వరూపం. యావత్ ప్రపంచంలోని అణగారినవర్గాల ఆత్మగౌరవ సూచిక అంబేద్కర్ అంటూ ఐక్యరాజ్యసమితి ప్రశంసించిం దంటే బాబాసాహెబ్ ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవాలి.

అంతటి మహోన్నతుడి గురించి భావి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక మోదీ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళుతోంది. నిజానికి అంబేద్కర్ గురించి తెలుసుకోవడం అంటే ఏమిటి? అణగారిన వర్గాల బాధలను తెలుసుకోవడం. దళిత కులంలో పుట్టి అంటరానివాడిగా వెలివేయబడ్డా, తినడానికి తిండి లేకపోయినా ఒకపూట పస్తులుంటూ ఆ పైసలతో పుస్తకాలు కొనుక్కుని మొక్కవోని దీక్షతో పెద్ద పెద్ద చదువులు చదువుకుని లక్ష్యాన్ని చేరుకుని అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించారు. ఎక్కడో మధ్యప్రదేశ్ లోని "మౌ" అనే ఓ చిన్న పల్లెటూళ్లో దళిత కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ పుట్టుకతో సంపన్నుడు కాదు... కటిక పేదరికాన్ని అనుభవించాడు. గుడ్డి దీపం వెలుతురులో బతికినోడు. ఎంత ఆకలి వేసినా ఒక్క పూటే భోజనం చేసేవాడు. డబ్బులు మిగిలించి వాటితో పుస్తకాలు కొనుక్కుని చదివేవాడు. చదువు కోసం 10 ఏళ్ల జీవితాన్నే ఫణంగా పెట్టాడు. విదేశాల్లో ఉన్నత విద్య చదువుకోవాలనే ఆసక్తి ఉన్న స్తోమత లేకపోవడంతో అప్పటి బరోడా మహారాజు వద్దకు పోయి సాయం కోరితే.... విదేశాల్లో చదువు ముగించుకుని వచ్చాక 10 ఏళ్ల పాటు తన సంస్థానంలోనే పనిచేయాలని షరతు పెడితే.... చదువు మీద మక్కువతో ఆ షరతును ఒప్పుకున్నాడు. మనకు స్వాతంత్ర్యం రాకముందే అంటే 1925లోనే దళిత, గిరిజన జాతులకు ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గాలుండాలని ఆనాటి సైమన్ కమిషన్ కు నివేదిక ఇచ్చారంటే ఆయనకున్న ముందుచూపుకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి. దళిత, గిరిజన, మహిళలందరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడు. ఒక మనిషికి ఒకే ఓటు.. సమాన విలువ పేరుతో అంబానీ అయినా అడుక్కునేవాడికైనా సరే ఒకే ఓటు కల్పించిన నాయకుడు. "ఓటు అనే ఆయుధాన్ని వాడుకుని శక్తివంతులవుతారో..... డబ్బుకు ఆశపడి ఓటును అమ్ముకుని బానిసలుగా బతుకుతారో మీ చేతుల్లోనే ఉంది"అని నిష్కర్షగా చెప్పిన మేధావి అంబేద్కర్. ఇయాళ ఓటు హక్కు వినియోగించుకుంటున్నా మంటే అంబేద్కర్ వల్లే సాధ్యమైంది. "రాజ్యాంగం ఎంత మంచిదైనా, దాన్ని నడిపేవారు చెడ్డవాళ్లయితే అది కూడా చెడిపోతుంది"అని నిర్మొహమాటంగా చెప్పిన మహనీయుడు. అంబేద్కర్ చెప్పినట్లుగానే కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగానికి అడుగడుగునా తూట్లు పొడిచింది. ఎమర్జెన్సీ పేరుతో రాజ్యాంగాన్ని చెరబట్టింది. వారసత్వ పాలనతో రాజ్యాంగ స్వరూపాన్ని మార్చేందుకు కుట్రలు చేసింది. ఇదేమిటని ప్రశ్నించిన అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్. మహాత్మాగాంధీ విజ్ఞప్తి మేరకు స్వాతంత్ర్యం వచ్చాక నెహ్రూ కేబినెట్ లో చేరిన కాంగ్రెసేతర వ్యక్తులు ఇద్దరే. వారిలో అంబేద్కర్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఉన్నారు. వీళ్లను కేబినెట్ నుండి తప్పించేందుకు కాంగ్రెస్ చేసిన కుట్రలు, అవమానాలు అన్నీ ఇన్నీ కావు. జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ను అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకించారు. అంబేద్కర్ లా మినిస్టర్ గా ఉన్నా సరైన గౌరవం ఇవ్వకుండా నెహ్రూ ప్రభుత్వం 370 ఆర్టికల్ తీసుకొచ్చారు. స్వాతంత్రానికి పూర్వం హిందువులకు వేర్వేరుగా అనేక వ్యక్తిగత చట్టాలుండేవి. వాటిని ఒకే చట్టంగా మార్చేందుకు 1951లో హిందూకోడ్ బిల్లును ప్రవేశపెట్టే సమయంలో మహిళలకు సమాన ఆస్తి హక్కులు, కుటుంబ ఆస్తిలో సమాన భాగస్వామ్యం ఉండాలని ప్రతిపాదించారు. ఒకే వ్యక్తికి ఒకే భార్య ఉండాలని, మహిళలకూ విడాకులు తీసుకునే హక్కు ఉండాలని, వివాహ బంధాన్ని చట్టపరమైన ఒప్పందంగా ఉండాలని, పిల్లలపై తల్లి హక్కులను గుర్తించాలని, మహిళలకు రిజర్వేషన్లు ఉండాలని ప్రతిపాదించారు. వాటిని పక్కనపెట్టి నెహ్రూ అంబేద్కర్ ను అవమానించారు. తీవ్ర మనస్థాపంతో అంబేద్కర్ కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి బయటకు వచ్చారు.

ఆ తరువాత 1952లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అంబేద్కర్ ఎంపీగా పోటీ చేస్తే.... కమ్యూనిస్టులతో చేతులు కలిపి అంబేద్కర్ ను ఓడించేందుకు కుట్ర చేశారు. 1954 ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా అంబేద్కర్ నిలబడితే ఆయనను ఓడించడానికి కాంగ్రెస్ స్వయంగా అభ్యర్థిని నిలబెట్టింది. చరిత్రలో అంబేద్కర్ ప్రాధాన్యత తగ్గించేందుకు కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేసింది. అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో ఆయన అంత్యక్రియలు నిర్వహించడానికి 2 గజాల జాగా కూడా కేటాయించలేదు(పీవీని కూడా ఇలానే అవమానించారు). చేసేదేమీలేక అంబేద్కర్ పార్థివ దేహాన్ని ముంబై తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. అంబేద్కర్ మృతదేహాన్ని పంపిన విమాన చార్జీలను చెల్లించాల్సిందిగా ఆయన భార్యకు బిల్లులను పంపించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ ది. ఆశ్చర్యకరమైన విషయం ఏందంటే... 1955లో నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడే తనకు తానుగా సిఫారసు చేసుకుని దేశ అత్యున్నతమైన భారతరత్న అవార్డు అందుకున్నారు. 1971లో ఇందిరాగాంధీ సైతం అదే సాంప్రదాయాన్ని కొనసాగించింది. రాజీవ్ గాంధీసహా కాంగ్రెస్ లో ఉన్న ప్రముఖ నాయకులకు భారతరత్న అవార్డులిచ్చారు. కానీ అంబేద్కర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భారతరత్న ఇవ్వలేదు. ఇంకా బాధాకరమేందంటే...అంబేద్కర్‌ను ఓడించిన అభ్యర్థి ఎన్.ఎస్. కజ్రోల్కర్‌కు 1970లో కాంగ్రెస్ ప్రభుత్వం పద్మభూషణ్ ప్రదానం చేసింది. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచేందుకు కూడా కాంగ్రెస్ ప్రాధాన్యం ఇవ్వలేదు. దళిత జాతి అభ్యున్నతి కోసం జీవితాన్ని అంబేద్కర్ ధారపోస్తే.... కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎస్సీ, ఎస్టీలకు దశాబ్దాలపాటు సామాజిక న్యాయాన్ని దూరం చేసింది. అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను, సిద్ధాంతాలను అమలు చేస్తున్న ఏకైక జాతీయ పార్టీ ఏదైనా ఉందంటే.... అది బీజేపీ మాత్రమే.

నెహ్రూ ఏకపక్ష విధానాలను ప్రశ్నించిన అంబేద్కర్‌ను పార్లమెంట్ లో అడుగుపెట్టకుండా రెండుసార్లు కాంగ్రెస్ ఓడిస్తే జన సంఘ్ పార్టీ అంబేద్కర్ ను బెంగాల్ లో ఎమ్మెల్సీగా చేసింది. బీజేపీ మద్దతుతోనే నాటి వి.పి.సింగ్ ప్రభుత్వం ఏర్పడగానే 1990లో అంబేద్కర్‌కు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. పార్లమెంట్‌లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసింది. అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14న ఎన్డీయే ప్రభుత్వం "రాష్ట్రీయ సమరసత దినంగా" నిర్వహిస్తోంది. 2014లో మోదీగారు ప్రధాని పగ్గాలు చేపట్టి పార్లమెంట్ లో అడుగుపెట్టిన వెంటనే అంబేద్కర్ విగ్రహానికి ప్రణమిల్లి 'చాయ్ వాలాకు ప్రధాని పదవి దక్కిందంటే...అది అంబేద్కర్ పెట్టిన భిక్షే'అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలే బీజేపీ విధానమని చెప్పిన నాయకుడు మోదీ.

అంబేద్కర్ నడయాడిన జన్మభూమి, శిక్షాభూమి, దీక్షాభూమి, మహాపరినిర్వాణ్, చైతన్య భూమి పేరుతో పంచ తీర్థాలుగా ప్రకటించి ఆయన గొప్పతనాన్ని భావితరాలకు చాటిచెబుతున్నారు. అంబేద్కర్ స్మారక స్టాంపు, బిల్లుల విడుదల చేయడమే కాకుండా 120 దేశాల్లో అంబేద్కర్ జయంతి రోజున సామాజిక న్యాయం, సమరసత వేడుకలు నిర్వహించారు. జాతీయ బీసీ కమిషన్ కు జాతీయ హోదా కల్పించారు. బీజేపీ సిద్ధాంతాలకు, అంబేద్కర్ ఆలోచనలకు సారూప్యత ఉంది. ఆర్థిక, సామాజిక సమానత్వ ం రాజకీయ స్వేచ్ఛ హక్కులు దక్కినప్పుడే అది నిజమైన స్వాతంత్ర్యమనే అంబేద్కర్ గారి ఆలోచనలను ఆచరణలో చూపుతున్న మహానాయకుడు నరేంద్రమోదీ గారు. అణగారిన వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో.... బ్యాంకు ముఖమే చూడని 52 కోట్ల మంది పేదలకు జన్ ధన్ ఖాతాలను తెరిపించిన నేరుగా సంక్షేమ పథకాల నగదులో భాగంగా ఇప్పటి వరకు దాదాపు 50 లక్షల కోట్ల రూపాయలను జమ చేశారు. ఆవాస్ ద్వారా 4 కోట్ల ఇండ్లను నిర్మించారు. మరో 3 కోట్ల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 81 కోట్ల మందికి ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచితంగా రేషన్ బియ్యం అందించారు. 15 కోట్ల గ్రామీణ కుటుంబాలకు 'హర్ ఘర్ జల్ యోజన' ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్లు అందించారు. 12 కోట్ల మందికి స్వచ్ఛ భారత్ టాయిలెట్లు నిర్మించారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 77 కోట్ల మందికి 5 లక్షల వరకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించారు. 10 కోట్ల 33 లక్షల కుటుంబాలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద దాదాపు 4 లక్షల కోట్ల రూపాయలను 11 కోట్ల మంది రైతుల ఖాతాల జమ చేశారు. ఇక డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అంబేద్కర్ ఆలోచనల్లో భాగమే. వాటిని అమలు చేయాలని మోదీ ప్రభుత్వం ముందుకొస్తే అడ్డుకుని అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్. 52 కోట్ల జనాభా ఉన్నప్పుడు 543 ఎంపీ సీట్లు ఖరారు చేసినం. ఇప్పుడు భారతదేశ జనాభా 140 కోట్లు. పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకుని పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను పెంచాలని నరేంద్రమోదీ ప్రభుత్వం ఆలోచించి బిల్లును రూపొందించి అమలు చేయాలనుకుంటే అడ్డుకున్న ఘనత కాంగ్రెస్ దే.

ఈ బిల్లు అమలై ఉంటే అస్తవ్యస్తంగా ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేల స్థానాలను సరిచేయడంతోపాటు అదనంగా 50 శాతం సీట్లు పెరిగే అవకాశముండేది.

ఉదాహరణకు నా పార్లమెంట్ పరిధిలో 5 జిల్లాల కలెక్టర్లు, ఎంతో మంది అధికారులున్నారు. సీట్లు పెంచి ఉంటే...ఎంపీ సీట్లు పెరిగి కొత్త వాళ్లకు అవకాశం వస్తుంది. మహిళా బిల్లును అడ్డుకుని దేశ మహిళలను అవమానించింది. కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే, ఎన్సీపీ పార్టీల దృష్టిలో సోనియాగాంధీకి, ప్రియాంక గాంధీ, డింపుల్ యాదవ్, కనిమోళి, సుప్రియా సూలెకు పదవులు వస్తేనే మహిళలకు న్యాయం జరిగినట్లు. సాధారణ మహిళలకు పదవులు వస్తే వాళ్ల పునాదులు కూలిపోతాయనే భయంతోనే మహిళా బిల్లును అడ్డుకుంటోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు అంబేద్కర్ ఆలోచనలో భాగమే. ఆనాడు అంబేద్కర్ ను ఏ విధంగా అవమానపరిచారో, అంబేద్కర్ ఆలోచన మేరకు మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తున్న నరేంద్రమోదీని అవమానించేందుకు కుట్రలు చేస్తోంది.


ఈ సందర్భంగా మేధావులను కోరేదొక్కటే. మేధావుల మౌనం సమాజానికి అరిష్టం. మీకు రాజకీయాలతో పనిలేదు. వ్యక్తులతో పనిలేదు. సమాజంలో తప్పు జరిగితే ఇది తప్పు అని చెప్పాల్సిన బాధ్యత మీపై ఉంది. మంచి పనులు చేస్తే సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత కూడా మీపై ఉంది. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లుపై మేధావి వర్గం మౌనం వహించడం, పక్షపాత ధోరణి అవలంబించడం సరికాదు. అంబేద్కర్ సమాజంలో జరిగే మంచి చెడులపై, పాలకుల నిర్ణయాలపై నిష్కర్షగా అభిప్రాయాలను చెప్పేవారు. జాఝునంలో అంబేద్కర్ వారసులైన మీరు అందుకు భిన్నంగా మౌనం వహించడం సమాజానికి మంచిది కాదు. ఇకనైనా మౌనం వీడండి. తప్పును తప్పుగా చెప్పండి. ఆ బిల్లులతో మహిళలకు, సమాజానికి మంచి జరుగుతుందని భావిస్తే మీడియా, సోషల్ మీడియా, సదస్సులు, సమావేశాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుతున్నా.

## హుజూరాబాద్ డంప్ యార్డ్‌పై బీజేపీ యుద్ధభేరీ...

- నిరసనలు, రాస్తారోకోలతో ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయం
- ఉద్యమ కార్యాచరణపై హుజూరాబాద్ నాయకులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ భేట
- ఉద్యమ సెగ సర్కార్ పెద్దలకు తగిలేదాకా పోరాడండి
- డంప్ యార్డ్ ఏర్పాటైతే హుజూరాబాద్ ప్రజల బతుకులు దుర్భరమే
- ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం
- చివరకు పెళ్లి సంబంధాలు కూడా రాని దుస్థితి ఏర్పడింది
- కరీంనగర్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల ప్రజల దుస్థితిని కళ్లారా చూస్తున్నా
- అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధం కండి
- బీజేపీ శ్రేణులకు బండి సంజయ్ పిలుపు

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 20:** హుజూరాబాద్ శివారులో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ యుద్ధ భేరీ మోగించింది. నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలు, దీక్షలుసహా వివిధ రూపాల్లో ఉద్యమాన్ని తీవ్ర తరం చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాటాలను కొనసాగించేందుకు సిద్ధమవుతోంది. బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో హుజూరాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు సోమవారం రోజున కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో భేటీ అయ్యారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయంతో హుజూరాబాద్ ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయా పార్టీ శ్రేణులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటైతే ఆ పరిసరాల్లో నివసించే ప్రజల బతుకులు దుర్భరంగా మారతాయని ఈ సందర్భంగా బండి సంజయ్ అన్నారు. డంపింగ్ యార్డు ఉంటే తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, హుజూరాబాద్ యువతకు పెళ్లి సంబంధాలు కూడా వచ్చే పరిస్థితి ఉండదని చెప్పారు. కరీంనగర్ డంపింగ్ యార్డుతో చుట్టుపక్కల ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూశానని, అలాంటి పరిస్థితి ఎవరికీ రావొద్దని అన్నారు. హుజూరాబాద్ ప్రజల ఆందోళన సహేతుకమైన నేపథ్యంలో బీజేపీ పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు. ఒక్కసారి ఉద్యమం ప్రారంభిస్తే... వెనకడుగు వేయొద్దని, సర్కార్ దిగొచ్చేదాకా వివిధ రూపాల్లో ఉధృతంగా పోరాడుతూనే ఉండాలని చెప్పారు. ఉద్యమ సెగ సర్కార్ పెద్దలకు తాకే దాకా పోరాడాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలను సంపూర్ణంగా అందిస్తానని హామీ ఇచ్చారు. కొన్ని రాజకీయ పార్టీలు, నాయకులు బీజేపీ ఇమేజ్ ను దెబ్బతీసేందుకు హేళనగా మాట్లాడినా పట్టించుకోవాల్సిన అవసరం లేదని, మన పోరాటాలే వారికి జవాబు కావాలని అన్నారు. అనంతరం డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై బండి సంజయ్ చాలా సేపు చర్చించారు. ఏరోజు ఏయే కార్యక్రమాలు చేపట్టాలనే అంశంపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ నుండి రాష్ట్ర పెద్దల వరకు కలిసి నిరసనను తెలియజేయాలని కోరారు. అట్లాగే ఒకవైపు ప్రజాక్షేత్రంలో పోరాటాలను ఉధృతం చేస్తూనే మరోవైపు న్యాయ పోరాటానికి సైతం సిద్ధం కావాలని సూచించారు. తొలుత రేపు హుజూరాబాద్ లో బీజేపీ ముఖ్య నేతలతో జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సమావేశమై ఉద్యమ కార్యాచరణ ప్రతిపాదనలపై చర్చించనున్నారు. అనంతరం అదేరోజు హుజూరాబాద్ లో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఆ తరువాత జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేయాలని భావిస్తున్నారు.

## 92 ఏళ్ల వయసులో చాలామందికి నడవడానికే ఆసరా కావాలి




### కానీ ఈ బామ్మ మాత్రం ఏకంగా ఆపరేషన్ థియేటర్‌లో నిలబడి ప్రాణాలకు ప్రాణం పోస్తున్నారు!

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20 :** 92 ఏళ్ల వయసులో చాలామందికి నడవడానికే ఆసరా కావాలి, కానీ ఈ బామ్మగారు మాత్రం ఏకంగా ఆపరేషన్ థియేటర్‌లో నిలబడి ప్రాణాలకు ప్రాణం పోస్తున్నారు! హైదరాబాద్‌కు చెందిన ఈ 92 ఏళ్ల వృద్ధ గైనకాలజిస్ట్ డాక్టర్ కథ వింటే ప్రతి ఒక్కరికీ రోమాలు నిక్కబొడుచుకుంటాయి. బయట ప్రపంచంలో ఎప్పుడూ politics మరియు democracy గురించి వాడివేడి చర్చలు జరుగుతూనే ఉంటాయి. ఒక దేశాభివృద్ధికి governance, transparency, మరియు accountability ఎంత అవసరమో, ఒక సమాజం ఆరోగ్యంగా ఉండటానికి నిజమైన public service కూడా అంతే అవసరం.ఎలాంటి పదవులు ఆశించకుండా, అసలైన శ్రీముఃనవతీంప్తఃఅజూ అంటే ఏమిటో ఈమె తన చేతల్లో చూపిస్తున్నారు. గత ఆరు దశాబ్దాలుగా అంటే 60 ఏళ్లుగా ఆమె వైద్య వృత్తిలో ఏకధాటిగా కొనసాగుతున్నారు.ఈ ఆరు దశాబ్దాల కాలంలో ఆమె ఎన్నో వేల మందికి సురక్షితంగా ప్రసవాలు చేశారు. ఒకప్పుడు ఆమె చేతుల్లో పుట్టిన బిడ్డలు, ఇప్పుడు తమ పిల్లల ప్రసవాలకు కూడా ఆమె దగ్గరికే వస్తున్నారు అంటే ఆమె పట్ల వాళ్లకున్న నమ్మకం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్‌కు చెందిన ఈ వృద్ధ వైద్యురాలి అంకితభావం మాటల్లో చెప్పలేనిది. వృద్ధాప్యం ఆమె శరీరానికి వచ్చిందేమో కానీ, ఆమె వైద్య సేవ చేయాలన్న సంకల్పానికి రాలేదు. ఈ 60 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఆమె ఎన్నో రకాల సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ వెనకడుగు వేయలేదు.

ఉదయం లేచిన దగ్గరి నుండి ఆసుపత్రిలో పేషెంట్లను చూస్తూ, అవసరమైనప్పుడు సర్జరీ సమయంలో గంటల తరబడి ఆపరేషన్ థియేటర్ లో నిలబడి యువ డాక్టర్లకు సైతం మార్గదర్శకంగా నిలుస్తున్నారు.

ఆధునిక వైద్య విధానాలు మారుతున్నా, తన అపారమైన అనుభవాన్ని నేటి తరానికి పంచుతూ, ఎందరికో రోల్ మోడల్ గా నిలుస్తున్నారు.

ప్రతి రోజూ ఆపరేషన్ థియేటర్ లో అడుగుపెట్టగానే ఆమెలోని శక్తి రెట్టింపు అవుతుంది. ఆమె అనుభవం ముందు ఎలాంటి సంక్లిష్టమైన ప్రసవమైనా అత్యంత సులభంగా జరిగిపోతుంది. అలసట అనే మాటే ఆమె నిఘంటువులో లేదు. వైద్యో నారాయణో హరిః అనే మాటకు నిజమైన నిలువెత్తు నిదర్శనం ఈమె. విశ్రాంతి తీసుకోవాల్సిన వయసులో కూడా తన ఊపిరి ఉన్నంత వరకు వైద్య సేవ చేస్తానంటున్న ఆమె నిస్వార్థ సేవకు ప్రతి ఒక్కరూ పాదాభివందనం చేయక తప్పదు.

## ట్యాంక్ బండ్‌పై ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

### సామాజిక సమానత్వానికి బసవన్న మార్గదర్శి: అశోక్ ముస్తాపురే

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20 :** హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై బసవేశ్వర జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్ ముస్తాపురే గారు పాల్గొని, బసవన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు గారు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప గారు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు గారు మాట్లాడుతూ, బసవేశ్వరుడు అందించిన "కాయకమే కైలాసం" (పనే దైవం) అనే సూత్రం సమాజానికి దిక్సూచి అని, శ్రమకు గౌరవం కల్పించిన మహనీయుడు బసవన్న అని కొనియాడారు.

**అనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్ ముస్తాపురే మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ క్రింది కీలక అంశాలను వివరించారు:**

**మహిళా రిజర్వేషన్లు:** 12వ శతాబ్దంలోనే మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, సమాజంలో వారికి సముచిత స్థానం కల్పించిన గొప్ప సంస్కర్త బసవేశ్వరుడు.

**అనుభవ మంటపం:** అన్ని కులాలను, వర్గాలను కలుపుతూ, చర్చల ద్వారా సామాజిక సమస్యల పరిష్కారానికి 'అనుభవ మంటపాన్ని' స్థాపించి ప్రజాస్వామ్యానికి పునాది వేశారు.

**సామాజిక ఐక్యత:** కుల వివక్ష లేని సమాజం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, అందరినీ కలుపుకుని పోయే బసవన్న సిద్ధాంతాలే నేటికీ ఆచరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల కబ్జాలను అరికట్టండి:సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 20:**కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నంబర్ 326,307 లో ఉన్న ప్రభుత్వ భూమిని బస్సు టెర్మినల్ కోసం,కేంద్రియ విద్యాలయం కోసం,పోలీస్ క్యాంపు కోసం కేటాయించామని ప్రభుత్వం చెపుతుంటే,పత్రికలో వస్తున్నపటికి గతంలో హైడ్రా వచ్చి కూల్చినప్పటికి మళ్ళీ అదే స్థలంలో నిర్మాణాలు సాగుతున్నాయని కావున వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ నేడు జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో సిపిఐ జిల్లా నాయకత్వం జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజులరామారంలోని ప్రభుత్వ భూమిలో గత సంవత్సరంలో హైడ్రా కూల్చి వేసినప్పుడు కొంతకాలం కబ్జాలు ఆగిపోయినప్పటికీ మళ్లీ ఇప్పుడు మొదలయ్యాయని ఈ విషయాలను ఎప్పటికప్పుడు సిపిఐ నాయకత్వం మరియు పత్రికలు స్థానిక రెవెన్యూ అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల గతంలో హైడ్రా కూల్చి వేసినప్పుడు ఏ విధంగా అయితే ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు చెడ్డ పేరు వచ్చిందో,పేద ప్రజలు ఇబ్బంది పడ్డారో అదే సంఘటన మరోసారి పునరావృతమయ్యే అవకాశం ఉంది కాబట్టి అలాంటి సంఘటనలు జరగకుండా పేద ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ భూమిని కాపాడడానికి గట్టి చర్యలు తీసుకోవాలని



ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కోరడం జరిగింది. అధికారులు సెలవుల్లో ఉన్నప్పుడు మరియు అధికారులు మారినప్పుడు ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని కావున కబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాయిల్ గౌడ్ మండల కార్యదర్శిలు నరేంద్ర ప్రసాద్,రాములు , కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎన్ రెడ్డి నగర్‌లో "రీ లైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్" ఘన ప్రారంభం





**బి.ఎన్ రెడ్డి నగర్ వెలుతురు ఏప్రిల్ 20:**బి.ఎన్ రెడ్డి నగర్ సాగర్ కాంప్లెక్స్ శ్రీపురం కాలనీలో "రీ లైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్"ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రాంతీయంగా విశేష స్పందనను పొందింది. ఈ సెంటర్‌ను మేనేజింగ్ డైరెక్టర్స్ దొండేటి పార్థ రెడ్డి, మంచిరెడ్డి తరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆధునిక సౌకర్యాలతో న్యూరో సంబంధిత వ్యాధులకు సమగ్ర చికిత్స అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, న్యూరో రిహాబిలిటేషన్ వంటి సేవలు ప్రజలకు అత్యంత అవసరమని, ఈ సెంటర్ ద్వారా బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్స్ మాట్లాడుతూ, నిపుణులైన వైద్యులు, ఆధునిక పరికరాలతో రోగులకు ఉత్తమ సేవలు అందిస్తామని తెలిపారు. న్యూరో కార్డియాక్ ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ వంటి విభాగాల్లో సమగ్ర చికిత్స అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్కిన్ హీల్ మల్టీ స్పెషాలిటీ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవం

**డాక్టర్ శ్రీను చంద్రాస్ ఎండి గోల్డ్ మెడలిస్ట్**

**డాక్టర్ సత్యనారాయణ రావెళ్ల**

**నాగోల్ వెలుతురు ఏప్రిల్ 20:**నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో స్కిన్ హిల్ మల్టీ స్పెషాలిటీ కేర్ క్లినిక్ ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీను చంద్రాస్ మాట్లాడుతూ చర్మం మరియు జుట్టు సమస్యల కోసం సాధారణ చికిత్సలలో అన్ని రకాలుగా అడ్వాన్సగా మన స్కిన్ క్లినిక్ అందించబడునని అన్నారు మనకు లేజర్ యాంటీ మేజిక్ విధానాలు బొల్లి మరియు మంగు మచ్చల నివారణ ట్రీట్మెంట్స్ చక్కటి హెయిర్ పి ఆర్ పి జి ఎఫ్ జి ట్రాన్స్ఫర్ లేషన్ చేయబడునని ఈ సందర్భంగా అన్నారు ఇంత చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నూతన టెక్నాలజీతో రూపొందుకున్న క్లినిక్ ప్రతి ఒక్కరు సంప్రదించాలని ఈ సందర్భంగా అన్నారుపెరాక్సైడ్ మొటిమలకు మరియు ౹ాౠా థెరపీ జుట్టు పెరుగుదలకు వంటివి ఉన్నాయి.



ఆరోగ్యకరమైన చర్మం కోసం చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించి, యాంటీబయాటిక్స్, లేజర్ థెరపీ లేదా ప్రిస్క్రిప్షన్ క్రీమ్‌లను డాక్టర్ సలహా మేరకు ఉపయోగించుకోవచ్చు అని అన్నారు ముఖ్యమైన చర్మ సౌందర్యం జుట్టు మరియు చర్మంపై ఎరుపు రంగును తగ్గించటానికి అన్ని రకాల ట్రీట్మెంట్ మా వద్ద ఉన్నాయని వారన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ రావుల డాక్టర్ వెంకటరమణ రావుల డాక్టర్ మహాలక్ష్మి రావుల సిబ్బంది స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో దారుణం

**హాల్ టికెట్ ఇవ్వకపోవడంతో**

**బీటెక్ విద్యార్థి ప్రణీత్ ఆత్మహత్య**

**విద్యార్థి మృతదేహంతో కళాశాల ముందు**

**విద్యార్థి సంఘాల ఆందోళన**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 20:**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శేరిగూడ సమీపంలోని శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలోదారుణ మైన సంఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే కేవలం5000 అటెండెన్స్ ఫీజు కట్టకపోవ డంతో విద్యార్థికి ఎగ్జామినేషన్ హాల్ టికెట్ ఇవ్వని శ్రీ ఇందు కళాశాలయాజమాన్యం శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదివే ప్రణీత్ (22)అనే విద్యార్థి ఎప్పుడు మంచి మార్కులతో పాస్ అయ్యి మంచి ఉత్తీర్ణతతో ప్రథమ శ్రేణిలో ముందేడే విద్యార్థిహాల్ టికె ట్ ఇవ్వకపోవటంతో ఇక ఎగ్జామ్స్ రాయలేనని తీవ్ర మాస్తాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు శ్రీఇందు కళాశాల ముందు పలు విద్యార్థి సంఘాల ఆందోళన విద్యార్థిని కాలేజీ



యజమాన్యం అటెండెన్స్ ఫీజు వేధింపుతోనే ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ మీడియా ముందు బోరున విలపించిన తల్లిదండ్రులు అటెండన్స్ ఫీజు కట్టలేదని హాల్ టికెట్ ఇ వ్వకపోవ డంతోనే తమ కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసిన మృతుని త ల్లి దండ్రులు పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పచెప్పమని ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు విచారణ చేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఏసీపి కేపీవీ రాజు సీఐ యం మహేందర్ రెడ్డితెలిపారు

## చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ టి.డి.పి నేతల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, కేక్ కటింగ్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 20 వెలుతురు :**తెలంగాణ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలోని డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలో సౌత్ కమలానగర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జెండా దిమ్మె వద్ద ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. స్వర్ణాంధ్ర సృష్టికర్తగా, సైబరాబాద్ అభివృద్ధికి పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడిగా, యువతకు ఆదర్శప్రాయుడిగా నారా చంద్రబాబు నాయుడు చేసిన సేవలను నేతలు కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్లు, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 2014 నుంచి 2019 వరకు సేవలందించి, తిరిగి 2024 నుంచి ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ గడ్డమీది రాములు యాదవ్, రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, సీనియర్ నేతలు కొమ్ము ఉపేందర్, గోబేరు రమేష్, మత్తి వెంకట్ నాయుడు, యుండూరి వెంకటేశ్వరావు, రవి, మురళి, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకుడి దీర్ఘాయుష్షు, ఆరోగ్యాన్ని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు.

## పొద్దుటూరులో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం 6వ వార్డులో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 20 :** పొద్దుటూరు గ్రామ ప్రజలకు ఎదురవుతున్న తక్కువ వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకున్న చొరవ ఫలితాన్ని ఇచ్చింది. గ్రామంలో ఉన్న నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లలో వోల్టేజ్ సమస్యలు తీవ్రంగా ఉండటంతో, వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నరసింహ, ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు కలిసి ఎమ్మెల్యే కాలే యాదయ్యని కలిసారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు సంబంధిత డిఈ లేఖ అందజేశారు. అనంతరం డిఈ, ఏఈ సమాచారం ఇవ్వడంతో, త్వరితగతిన ట్రాన్స్‌ఫార్మర్‌కు సాంక్షన్ మంజూరు చేయబడింది. ఈ క్రమంలో సోమవారం పొద్దుటూరు గ్రామంలోని 6వ వార్డులో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి, గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నరసింహ గారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ప్రత్యేకంగా, ఈ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసినందుకు పొద్దుటూరు గ్రామపంచాయతీ తరఫున ఎమ్మెల్యే కాలే యాదయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, ఉమ్మెత్త శ్వేతా వినోద్ కుమార్, కోటే ప్రశాంత్, కోలన్ రమాదేవి, ఏనుగు నరేందర్ రెడ్డి, నటల అనిత రమేష్, ఎన్కెపల్లి మాధవ్, కవేలి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు ఏనుగు నరసింహారెడ్డి, కే శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచులు సురకంటి మల్లారెడ్డి, బండ నరసింహ, మాజీ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు మేకల మల్లారెడ్డి, కవేలి జంగారెడ్డి, పులకల రఘుపతి రెడ్డి, పులకల రాజేందర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ రెడ్డి, మేకల మాణిక్ రెడ్డి, ముమ్మింతల శివరాజ్, చాకలి వెంకటేష్, ధరణి, ఎన్కెపల్లి మాణిక్యం, కృష్ణ, మేకల నరసింహారెడ్డి, ఏనుగు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో 7వ సోమవారం అన్నదాన కార్యక్రమం

**అన్న దాన ప్రభువు పూజారి కృష్ణ ముదిరాజ్**



**మంచాల వెలుతురు ఏప్రిల్ 20:**మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామిదేవాలయంలో7వసోమవారం రోజు గౌడ సంఘంపెద్దలు దాతల సహకారంతో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్న శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి ఈసోమవారం అన్నదాన ప్రభువు పూజారి కృష్ణ ముదిరాజ్ సహకారంతో ముందుగా కంఠమహేశ్వరస్వామికి శివలింగానికి ప్రత్యేకపూజలు చేసిన శివస్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి అన్నదాన ప్రభువుపూజారి కృష్ణ ముదిరాజ్ ఉప సర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ గౌడ సంఘం పెద్దలు గ్రామస్తులు శివభక్తులు అనంతరం అ న్నదానకార్యక్రమం నిర్వహించారు భక్తులకు దగ్గర ఉండి అన్నప్రసాదం వడ్డించిన భక్తులు నూకం రాజు ముదిరాజ్ ఎన్నుదుల మహేష్ దొడ్డి జంగయ్య అన్నదాన కార్యక్రమంలోఅయ్యప్పస్వాముల గురుస్వామి కావలి శ్రీనివాస్ ముదిరాజ్ లొంగరీ దాసు భక్తులు వెదిరె రమణారెడ్డి అంతటిరాజుగౌ డ్ వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్ సుంకరి జంగయ్యగౌడ్ పాండాల రాములు గౌడ్ పల్లె శ్రీ నివాస్ గౌడ్ మెండు వెంకటరెడ్డి అంతటి జానకి గౌడ్ పాశం బాలరాజు గౌడ్ మాడపాకుల కృష్ణ బూర రాజు రమేష్ లింగం మద్ది బాషా భక్తులు తదితరులుపాల్గొన్నారు

## ఏపని అయినా విజయం సాధించాలంటే నమ్మకం (శ్రద్ధ), ఓర్పు (సబూరి) అవసరమని భోదించిన సద్గురు సాయిబాబా :



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 20:**సోమవారం 125 – గాజుల రామారం డివిజన్ మహాదేవ పురం శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం 14వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిధిగా హాజరై సద్గురు సాయినాధుడికి వార్షిక విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఏపని అయినా విజయం సాధించాలంటే నమ్మకం (శ్రద్ధ), ఓర్పు (సబూరి) అవసరమని భోదించిన సద్గురు సాయిబాబా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, ప్రసాద్, రంగారావు, సింహాచలం, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, నవీన్, మాజీ కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ,సురేష్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, చిన్నా చౌదరి, సాయిబాబా, సంగమేష్, శివా నాయక్, పలు డివిజన్లకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోప్రజావాణికి (48)

**ప్రజావాణిలో ప్రజలనుండి వచ్చిన దరఖాస్తుల సమస్యలు అధికారులు వెంటనే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 20:**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగరకలాన్ రంగారెడ్డిజిల్లా సోమవారం సమీకృత జిల్లాకార్యాలయాల స ముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (48) ఫిర్యాదులు అందాయి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి నారాయణ రె డ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల సత్వర పరిష్కా రం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అ ధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీ లన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూశాఖ 08ఇతర శాఖలు40 మొత్తం 48 దరఖస్తులు అందాయి అనంతరం జిల్లా కలెక్టర్ సినారాయణరెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయకుండా ఉండకూడదని తె లి పారు కొనుగోలు కేంద్రాలలోరైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించాలని సం బంధిత అధికారులకు సూచించారుఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి రెవె న్యూజిల్లా రెవె న్యూ అధికారి సంగీత వివిధ శాఖల జిల్లా అధికారులుకలెక్టరేట్ సూపరింటెండెంట్లు సంబం ధితఅధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యాకుసుమం వెంకట్రాం నర్సయ్య సేవలు చిరస్మరణీయం: మాజీ ఎంపీపీ వెంకట స్వామి

**40 ఏళ్ల అక్షర యజ్ఞం.. వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శి - సమ్మిగౌడ్**

**గురువంటే చీకటి వెంకట్రాం నర్సయ్యే: మండల గౌడ సంగం నాయకులు ..**



**కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 20:**అక్షరమే ఆయుధంగా, విద్యాబోధనే శ్వాసగా నాలుగు దశాబ్దాల పాటు విద్యాక్షేత్రంలో అలుపెరగని సేవలు అందించిన విద్యావేత్త, అజాతశత్రువు చీకటి వెంకట్రాం నర్సయ్య (జీవశాస్త్ర ఉపాధ్యాయులు)కు కేసముద్రం మండల గౌడ సంఘం నాయకులు సోమవారం కేసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 'ఆత్మీయ సన్మాన సభ'లో ఆయనను శాలువాలు, పూలమాలలతో ముంచెత్తారు.

ఈ సభలో మాజీ మండల అధ్యక్షులు శ్రీ పెరంబూదురు వెంకటస్వామి గారు,గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు మాట్లాడుతూ ..."చీకటి వెంకట్రాం నర్సన్న చీకటిని చీల్చి వెలుగును ప్రసాదించేవాడే గురువు..అలాంటి పేరును సార్థకం చేసుకుంటూ, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతులను వెలిగించిన మహోన్నత వ్యక్తి చీకటి వెంకట్రాం నర్సయ్య.40 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఆయన కేవలం పాఠాలు చెప్పలేదు, క్రమశిక్షణతో కూడిన పౌరులను తీర్చిదిద్దారు. 'గురుదేవోభవ' అనే మాటకు ఆయన ఒక నిలువెత్తు నిదర్శనం. వృత్తి పట్ల ఆయన చూపిన నిబద్ధత, విద్యార్థుల పట్ల చూపిన వాత్సల్యం నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శం. ఆయన పదవీ విరమణ పొందుతున్నారంటే అది కేవలం విద్యా రంగానికి ఒక సాంకేతిక విరమణ మాత్రమే, కానీ మన హృదయాల నుండి, సమాజ సేవ నుండి ఆయనకు ఎన్నటికీ విరమణ లేదు. నర్సయ్య తన శేష జీవితాన్ని సంపూర్ణ ఆరోగ్యంతో, ప్రశాంతంగా గడపాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను. సమాజ హితం కోసం ఆయన సలహాలు మాకు ఎప్పుడూ దిశానిర్దేశం కావాలి." అని అన్నారు ఈ కార్యక్రమంలో స్టేషన్ మాజీ సర్పంచ్ కన్న యాకన్న గౌడ్,అల్లం వెంకన్న,వెంకన్న ముదిరాజ్,కేసముద్రం గ్రామీణ మాజీ సర్పంచ్ మరియు కేజీఎస్ఎస్ అధ్యక్షులు రడం వెంకన్న గౌడ్, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ బండారు గోపమ్మ దయాకర్ గౌడ్, ప్రముఖ విద్యావేత్త మోడెం రవీందర్ గౌడ్, కేజీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చీకటి వేలాద్రి గౌడ్, పట్టణ అధ్యక్షులు అశోక్ గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొని నర్సయ్యను ఘనంగా సన్మానించి, వారి సేవలను వేనోళ్ల కొనియాడారు..

# గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలి- సిపిఎం




**మోత్కూర్, ఏప్రిల్ 20,(వెలుతురు న్యూస్):**పార్టీ పిలుపులో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించి గ్రామ శాఖ గుర్తించిన రాగిబావి గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి స్వాతి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పాల్గొని మాట్లాడుతూ......నూతన గ్రామ పంచాయితీగా రాగిబావి ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు గడచినా ఇప్పటి వరకు సొంత భవనం లేదని వెంటనే నిర్మించాలని కోరారు. గ్రామంలో అనేక చోట్ల విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని వెంటనే వాటిని సరిచెయ్యాలని, ధాన్యం కొనుగోలు కేంద్రం గ్రామంలో లేకపోవడంతో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు ఎటూ రెండు మూడు కిలో మీటర్ల దూరం వెళ్ళవలసి రావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించాలని, అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, సీనియర్ నాయకులు ఎన్నం వెంకట్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, ఎన్నం జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుతం వేసవి కాలం అయినందున జిల్లాలో ఎండ తీవ్రత ఉన్నందువలన తగు జాగ్రతలు తీసుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి




**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20** ప్రస్తుతం వేసవి కాలం అయినందున జిల్లాలో ఎండ తీవ్రత ఉన్నందువలన తగు జాగ్రతలు తీసుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారము జిల్లా అధికారులతో వేసవి తీవ్రత (హీట్‌వేవ్) నేపథ్యంలో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రత (హీట్‌వేవ్) దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసర పరిస్థితులు లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. బయటకు వెళ్లే సందర్భంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, పండ్లరసాలు వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.హీట్‌వేవ్ ప్రభావం వల్ల అలసట, తలనొప్పి, వాంతులు, చెమటలు ఎక్కువగా పట్టటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లాలని సూచించారు.కూలీలు, కార్మికులు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లోనే పనులు నిర్వహించుకోవాలని, సంబంధిత అధికారి తగిన చర్యలు తీసుకోవాలని , బస్టాండ్ , రైల్వే స్టేషన్ ల దగ్గర చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో షెడ్డు , తాగునీరు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారికి సూచించారు.జిల్లాలోనీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ హాస్పటలలో డాక్టర్లు సిబ్బంది మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు వేసవి కాలమైనందున అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## శ్రీశైల జ్యోతిర్లింగ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కుటుంబ సభ్యులు



**శ్రీశైలం వెలుతురు ఏప్రిల్ 20:**కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టాలని మల్లికార్జున స్వామిని వేడుకున్న బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ జన్మదినం సందర్భంగా శ్రీశైల జ్యోతిర్లింగ మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు లింగం గౌడ్ పేర్కొన్నారు.

## వైయస్సార్ యువసేన నాయకుడు గోరింకల నందకుమార్ ముదిరాజ్ నిశ్చితార్థ వేడుకలు పాల్గొన్న వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్



**మంచాల వెలుతురు ఏప్రిల్ 20:** మంచాల మండలం లింగం పల్లి గ్రామంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన ఇబ్రహీంపట్నం మండలం వైయస్సార్ యువసేన మండలం నాయకుడువైయస్సార్ వీరఅభిమాని గోరింకలనందకుమార్ ముదిరాజ్ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ యాదగిరి నాగేష్ గౌడ్ అల్లం పల్లి శ్రీనివాస్ గుప్తా మహమ్మద్ పాషా గోరింకలస్వామి ముదిరాజ్ తదితరులుపాల్గొన్నారు

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి.



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 20:** సోమవారం రోజున సిఎంసీ, కొంపల్లి సర్కిల్‌ఉ56 కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 2 వినతి పత్రలు (అప్లికేషన్లు) స్వీకరించబడినది.సాయిబాబా నగర్ లోని ప్రాపర్టీ టాక్స్ సంబంధించిన సమస్య గురించి మరియు జనప్రియ అపార్ట్మెంట్ కామన్ రోడ్డు నందు భారీకేడ్లు మరియు సిమెంట్ బల్లలు తొలగించుట గురించి.స్వీకరించిన వినతిని సంబంధిత శాఖ అధికారులకు పంపించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## విరిగిన చెట్లను తొలగించి, నూతన కరెంట్ స్థంభాలను వెంటనే ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 20**ఆదివారం సాయంత్రం పద్మనగర్ ఫేస్ -2 సాయిబాబా నగర్ లో ఈదురు గాలులకు నెలకొరిగిన విద్యుత్ స్తంబాలను, చెట్లను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈదురు గాలులతో కూడిన వర్షానికి నేల కోరిగిన చెట్లను, స్తంబాలను తొలగించి వాటి స్థానంలో నూతన కరెంట్ పోల్ లను ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యంగా కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, స్థానిక సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 20:** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక పట్టణ కేంద్రంలోని డాన్ బోస్కో పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ముందుగా అగ్ని ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఫైర్ ఆఫీసర్ బి.మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. అకస్మాత్తుగా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా నియంత్రించాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా వేసవికాలంలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయి. దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి.మధుసూదన్ రెడ్డి,లీడింగ్ ఫైర్ ఫైటర్ డి.రామ్ నర్సయ్య, అగ్నిమాపక సిబ్బంది మీర్జా షఫీ భేగ్, మహేశ్వరం పాండు, దావునూరి గోపాల్, చలమల్ల మధు మరియు పాఠశాల కరస్పాండెంట్ జానీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 20:** మండల కేంద్రంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన సందర్భంగా పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం పల్లివాడ ఇంద్రపాలనగరం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్. జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్.కె చాంద్. మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ఉప సర్పంచులు నల్ల స్వామి, చొప్పరి నరసింహ. నాయకులు మంటి లింగస్వామి, బొడ్డు అల్లయ్య, రవ్వ నరసింహ, మందడి శ్రీధర్ రెడ్డి, రాస వెంకటేశ్వర్లు, చిన్నపాక శ్రీనివాసులు, గర్దాస్ కరుణాకర్, బుర్ర శ్రీశైలం, నల్ల సైదులు, బొడ్డుపల్లి రాజు, ఆవుల శ్రీధర్, మేడి కృష్ణ, వంగాల యాదయ్య, నారపాక రమేష్, వర్కల మల్లేష్, పోషబోయిన లింగయ్య, బొల్లం నరసింహ, వంగాల సాయికుమార్, గర్దాసు శ్రీకాంత్, పోషబోయిన నాగరాజు, రమేష్, శ్రీను, వెంకటేష్, యాదయ్య, చెరుకు ఉపేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది

## నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ గర్దాస్ విక్రమ్




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 20:** కమ్మగూడెం ఆర్. బి. ఆర్ ఫంక్షన్ హాల్ లో ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నక్క దశరథ - కమలమ్మ కుమారుడి నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేసిన ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్. ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,సింగణబోయిన జంగయ్య, మంటి లింగస్వామి,రవ్వ నర్సింహా, ఎర్రబోయిన స్వామి,నీరుడు నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల



**యాదగిరిగుట్ట , ఏప్రిల్ 20 వెలుతురు** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని రెండు మూడో వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్టలో ప్రతి కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం పెద్ద ఎత్తున చేపడుతున్నామని అన్నారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తొలిగిపోనున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఆయా కాలనీలలో సరియైన అంతర్గత రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున సిసి రోడ్ల నిర్మాణంతో ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజల ఇబ్బందులు సమస్యలు పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నామని అన్నారు . ఈ సందర్భంగా రెండవ వార్డులో కాటమయ్య గుడి వద్ద సిసి రోడ్డుకు, అదేవిధంగా మూడవ వార్డులో ఎర్ర పోచమ్మ ఆలయం వద్ద సిసి రోడ్డుకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచందర్, కౌన్సిలర్లు బూడిద మధు , కాటబత్తిని స్వప్న ఆంజనేయులు, బోడ రాధ , కర్రె మాధవి ప్రవీణ్, బిట్టు సరోజ హరీష్, పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్, సాధునేని ధనలక్ష్మి మధుకర్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, పేరబోయిన సత్యనారాయణ యాదవ్, బబ్బూరి శ్రీధర్ గౌడ్, వెంకట్ రెడ్డి, గుండు నరసింహ గౌడ్, బంథారపు బిక్షపతి గౌడ్, మొలుగు నరసింహ, మహమ్మద్ సలాం, గుడ్ల నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ గ్రాడ్యుయేషన్ డే



**గుండాల ఏప్రిల్ 20,(వెలుతురు):**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో పోషణ పక్వాడా భాగంలో ఈసీసీఈ గ్రాడ్యుయేషన్ డే అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ యాకూబ్ పాషా బేగం మాట్లాడుతూ మూడు సంవత్సరములు నిండిన పిల్లలకు 90% మెదడు అభివృద్ధి చెంది ఉంటుంది కాబట్టి ఆ విద్యార్థులకు అభివృద్ధి చెందడం కోసం పిల్లలకు తాతలు నానమ్మలు చిన్నచిన్న కథలు వివరించాలని అన్నారు.

ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించి ప్రభుత్వం అందించే పోస్టాహారాలను పొందాలని వివరించారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి నుండి ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు పాల్, అంగన్వాడీ టీచర్లు జీ వాన్ని,జే నిర్మల, ఏఎన్ఎం రేణుక, ఆశా వర్కర్ లావణ్య,అటెండర్ చంద్రయ్య, ఆయాను సుశీల, తల్లులు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సామాజిక వర్గానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

### తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో ఘనంగా వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం



యాదగిరిగుట్ట, ఏప్రిల్ 20 వెలుతురు వడ్డెర సామాజిక వర్గానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున తగిన ప్రోత్సాహం అందిస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ యాదాద్రి భువనగిరి జిల్లా వడ్డెర సంఘం యాదగిరిగుట్ట వడ్డెర సంఘం ఆధ్వర్యంలో తొలితరం స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా వారు వడ్డే ఓబన్న విగ్రహాన్ని వడ్డెర సంఘం నేతలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. వడ్డెరులకు బడ్జెట్లో తగిన విధంగా నిధులు కేటాయించేలా వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని అన్నారు వారి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు . వడ్డరులకు వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు అన్ని రంగాలలో వారు అభివృద్ధి చెందేలా పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. అంతకుముందు తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలిమల్లు , ఆ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పల్లపు బాలయ్యలు మాట్లాడుతూ వడ్డరులకు వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు . తమ జనాభా 30 లక్షల పైగా ఉంటే ఆరు లక్షలు మాత్రమే ఉన్నట్లు చూపించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ లో వాటా ఇవ్వాలని కోరారు. యాదగిరిగుట్టలో వడ్డెర సత్రం, వడ్డెర భవనానికి స్థలం, నిధులను కేటాయించాలని అన్నారు. తమ వడ్డెరలను ఎస్టిలో చేర్చాలని కోరారు. ఇటీవల నాలుగు వేల మందితో హైదరాబాదులో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా ఉద్యమం చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో వడ్డే ఓబన్న విగ్రహాలను ఆవిష్కరించడంతోపాటు పెద్ద ఎత్తున వడ్డెర చైతన్య కార్యక్రమాలను నిర్వహించనున్నామని అన్నారు. విద్యారంగంలో తమకు ఏండ్లుగా అన్యాయం జరుగుతుందని సరైన చదువు లేక తమ సామాజిక వర్గం వారు కూలీలు గానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డరులకు విద్యా , వైద్యం , రాజకీయం, వ్యాపారం ఉద్యోగ రంగాలలో తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలతో పాటు భవిష్యత్తులో ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో వడ్డరులకు తగిన విధంగా సీట్లు ఇవ్వాలని కోరారు . బడ్జెట్లో తమకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వడ్డెర చైతన్య యాత్రను నిర్వహించి వడ్డెర సామాజిక వర్గంలో పెద్ద ఎత్తున చైతన్యం తీసుకువస్తామని అన్నారు. యాదగిరిగుట్టలో పెద్ద ఎత్తున తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరింప చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అంతకుముందు యాదగిరిగుట్ట పట్టణంలో వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున తరలివచ్చిన తెలంగాణ వడ్డెర సంఘం నేతలు, సంఘం సభ్యులు డప్పు చప్పుళ్ళు బాణాసంచా పేలుళ్లతో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద వడ్డే ఓబన్న విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తదితరుల చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం వడ్డెర సంఘం నేతలను, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులను పూలమాలలు శాలువాలతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలిమల్లు, ఆ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పల్లపు బాలయ్య, ఆ సంఘం కార్మిక విభాగం ఉపాధ్యక్షుడు కొడదల అంజయ్య, సంఘం గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్, వడ్డే ఓబన్న విగ్రహ దాత పీట్ల కథల్, ప్రధాన కార్యదర్శి కుంభం దేవరాజ్, వరికుప్పల వెంకటేష్, గుర్రం శ్రీనివాస్ , పల్లపు దుర్గయ్య, వరికుప్పల మల్లేష్, జరిపేట్ చంద్రయ్య , మంజుల నగేష్, పెనుగొండ సాంబశివరావు, వెంకన్న, శివరాత్రి దానయ్య , దండ్ల వెంకటయ్య , శివరాత్రి సురేష్ , భోదాసు మహేష్, ముద్దంగుల రవికుమార్, వరికుప్పల స్వామి, ఆలకుంట్ల రాజు, దండ్ల భానుచందర్ , దండ్ల బాల నరసింహ, శివరాత్రి కిష్టయ్య, శివరాత్రి సురేష్, పల్లపు నరేష్ , బోదాసు మహేష్ , సంతు, శివ , భాను , నగేష్ , ఆలకుంట్ల శ్రీను , ఆలకుంట్ల రాజు , మల్లేష్ , స్వామి , మహేష్ , పోచయ్య రవి , నరసింహ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి : ప్రభుత్వ విప్ బీర్ల

### దాతర్ పల్లి రెవెన్యూ పరిధిలో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 20 వెలుతురు** ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు . సోమవారం ఆయన పెద్దగుట్ట సమీపంలో దాతర్ పల్లి రెవెన్యూ పరిధిలో 100 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా దాతర్ పల్లి సర్పంచ్ కాల్నే సరిత భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులోకి నాణ్యమైన వైద్య సేవలు తేవడమే తమ లక్ష్యం అని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలందరి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఆలేరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. వంద పడకల ఆసుపత్రి తో పాటు మెడికల్ కళాశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు . అదేవిధంగా వేద పాఠశాల నిర్మాణం శరవేగంగా ముందుకు కొనసాగుతుందని అన్నారు . వంద పడకల ఆసుపత్రి మెడికల్ కళాశాలతో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యం చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో దాతరపల్లి సర్పంచ్ కాల్నే సరిత భాస్కర్ , ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి , యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచందర్, కౌన్సిలర్లు బూడిద మధు , కాటబత్తిని స్వప్న ఆంజనేయులు, బోడ రాధ , కర్రె మాధవి ప్రవీణ్, బిట్టు సరోజ హరీష్, పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్, సాధునేని ధనలక్ష్మి మధుకర్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, పేరబోయిన సత్యనారాయణ యాదవ్, బబ్బూరి శ్రీధర్ గౌడ్, వెంకట్ రెడ్డి, గుండు నరసింహ గౌడ్, బంథారపు బిక్షపతి గౌడ్, మొలుగు నరసింహ, మహమ్మద్ సలాం, గుడ్ల నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ జన్మదినం సందర్బంగా మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో పండ్లు, బ్రేడ్లు పంపిణీ

### బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్






**మిర్యాలగూడ వెలుతురు ఏప్రిల్ 20:** గత రెండు దశబ్దాలుగా పైగా బీసీల కోసం, బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం పోరాడుతున్న బీసీ ఉద్యమ నేత.... బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలోసోమవారం రోజున రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ గత రెండు దశబ్దాలుగా పైగా బీసీల టైగర్, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీల సమస్యలపై నిరంతరం అలుపెరుగని ఉద్యమాలు చేస్తున్న పోరాట యోధుడు బడుగు బలహీన వర్గాల ఉద్యమ గొంతుక, బలహీన వర్గాల విద్యార్థుల సమస్యలకై రాజీలేని పోరాటం చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ పోరాట యోధుడు, బీసీలకు వారి హక్కుల కోసం చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్ ల సంకల్పం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న,ఏలాంటి స్వార్థం లేకుండా చేస్తున్న బీసీ ఉద్యమ నేత బడుగు బలహీన వర్గాల కోసం, నిరుద్యోగ యువత కోసం, విద్యార్థుల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ కోసం... బీసీ నేత బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అలుపెరుగని పోరాట ప్రతిమ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ::బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ యువజన జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్ రజక, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు సత్య ప్రకాష్ నాయుడు, బీసీ యువనాయకులు వెలిజాల సైదులు నాయి బ్రహ్మణ,ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, నరేష్, దోనేటి అశోక్, కృష్ణబాబు, బంటు సైదులు, భాషం శ్రీనివాస్, ఘంటా రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## మోత్కూరులో ఘనంగా విశ్వగురు బసవేశ్వర జయంతి వేడుకలు



**మోత్కూరు, ఏప్రిల్ 20,(వెలుతురు న్యూస్ ):**సామాజిక విప్లవకారుడు, "కాయకమే కైలాసం" అని చాటిన భక్తి భాండారి, విశ్వగురు మహాత్మ బసవేశ్వర 893వ జయంతి వేడుకలను మోత్కూరు మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో బసవన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల గౌరవ అధ్యక్షులు బాహుబలి విజయ్ కుమార్ మరియు మండల అధ్యక్షుడు పట్టూరి అంజయ్య మాట్లాడుతూ, 12వ శతాబ్దంలోనే అంటరానితనం, స్త్రీ-పురుష వివక్ష లేని సమాజం కోసం బసవన్న పోరాడారని గుర్తుచేశారు. కులమతాలకు అతీతంగా మానవత్వమే గొప్పదని చాటిన ఆయన ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని వారు పేర్కొన్నారు. బసవన్న చూపిన బాటలో నడుస్తూ సంఘ ఐక్యతకు, సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో సంఘం నాయకులు మరియు సభ్యులు సూగురి సురేష్, జలంధర్, పటూరి శివ, అరాణి శశిధర్, పట్టూరి కోటి, ఆకుల సోమయ్య, జుంజురు బిక్షపతి, గుండా శివ, అల్లం ఈశ్వరయ్య, మడిగే భూమయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ బసవేశ్వర 893వ జయంతి ఘనంగా నిర్వహణ

**◈ సమానత్వం, మానవతా విలువల సాధనకే బసవన్న బోధనలు...**

**◈ మాజీ మంత్రి డా. ఏ. చంద్రశేఖర్...**



**జహీరాబాద్ వెలుతురు, ఏప్రిల్ 20:** సామాజిక సంస్కర్త, మహనీయుడు మహాత్మ బసవేశ్వర 893వ జయంతి ఉత్సవాలు జహీరాబాద్ పట్టణంలోని హుగ్గెల్లి బైపాస్ వద్ద ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ ఇంచార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవన్న సమాజానికి అందించిన సందేశాలు యుగయుగాల పాటు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. సమానత్వం, సత్యం, న్యాయం వంటి విలువలను ప్రతి వ్యక్తి తన జీవితంలో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేయడమే నిజమైన భక్తి అని బసవన్న ఇచ్చిన సందేశం నేటి తరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా సమాజంలో సమానత్వం నెలకొల్పడం ద్వారా మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, మానవతా దృక్పథంతో జీవించడం ద్వారా బసవేశ్వర ఆశయాలను సాకారం చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. యువత బసవన్న బోధనలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండేం నర్సింలు, కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, ఏఎంసీ డైరెక్టర్ కిషన్, సర్పంచ్ రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి రాములు, నయిమ్ అహ్మద్, వీర్ శెట్టి, గౌసొద్దీన్, జనార్ధన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడగా, స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై బసవన్నకు ఘన నివాళులు అర్పించారు.

# నిమ్జ్ భూసేకరణపై రైతుల ఆవేదన ఉధృతి

**అక్రమ కేసులతో భయపెట్టే ప్రయత్నాలు విఫలం ....**

**న్యాయం కోసం పోరాటం కొనసాగుతుంది...**



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** నిమ్జ్ పేరుతో భూములు ఇవ్వమని ఒత్తిడి తెస్తూ, రైతులపై అక్రమ కేసులు నమోదు చేసి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని, రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేపట్టడం దారుణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2013 భూసేకరణ చట్టానికి విరుద్ధంగా భూములు స్వాధీనం చేసుకోవడం ప్రభుత్వ పెద్ద తప్పు అని పేర్కొన్నారు. ఇంకా బాధాకరమైన విషయం ఏమిటంటే, ఈ ప్రాంతంలోని కొంతమంది నాయకులు రైతుల పక్షాన నిలవకుండా ప్రభుత్వ అన్యాయానికి మద్దతు ఇస్తున్నారని, ఇది రైతులకు చేసిన మోసం అని విమర్శించారు. గ్రామాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ కష్ట సమయంలో తమ వెంట ఎవరు ఉన్నారో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సరైన సమయం వచ్చినప్పుడు రైతుల తరఫున గట్టిగా సమాధానం ఇస్తామని హెచ్చరించారు. మా ఇళ్లు కాలి మేము బాధపడుతుంటే, మీరు పండగలు చేసుకుంటారా? మీరు నిజంగా నాయకులేనా? అని ప్రశ్నించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రైతు పోరాటం ఆగదని రైతులు స్పష్టం చేశారు.

# మహాత్మా బసవేశ్వర 893వ జయంతి ఘనంగా నిర్వహణ

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు...**

**సమానత్వ సందేశం పునరుద్ఘాటన...**



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** మహాత్మా బసవేశ్వర 893వ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దత్తగిరి కాలనీలో గల బసవేశ్వర విగ్రహానికి ఘనంగా పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని బసవేశ్వరుని సేవలను స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ మాట్లాడుతూ, బసవేశ్వరుడు హైందవ మతాన్ని సంస్కరించిన గొప్ప మహనీయుల్లో ఒకరని తెలిపారు. బసవన్న, బసవుడు, విశ్వగురు అని కీర్తింపబడే ఆయన సమాజంలో నెలకొన్న కుల వ్యవస్థ, వర్ణ వివక్ష, లింగ అసమానతలను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది అని పేర్కొన్నారు. బసవన్న వచన సాహిత్యం ద్వారా సమాజంలో సమానత్వం, సౌహార్దం, నైతిక విలువలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతులను చేశారని తెలిపారు. ఆయన బోధనలు కులమత భేదాలను అధిగమించి సమాజాన్ని ఒకటిగా కట్టిపడేశాయని చెప్పారు. వీరశైవ మత పునరుద్ధరణలో బసవేశ్వరుని పాత్ర విశేషమని, ఆయన ఖ్యాతి కర్ణాటక సరిహద్దులను దాటి దేశవ్యాప్తంగా విస్తరించిందని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, సోషలిజం వంటి భావజాలాలను కారల్ మార్క్స్ కంటే ముందుగానే బసవన్న ప్రచారం చేశారని అభిప్రాయపడ్డారు. సమాజంలో ప్రతి వ్యక్తికి సమాన హక్కులు ఉండాలని ఆయన ఆశయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జై రాజ్ మాదిగ (ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు), నిర్మల్ మాదిగ (ఎమ్మార్పీఎస్ మొగుడంపల్లి మండల ఇన్‌చార్జ్), కిట్టు, బాల నరసింహులు మాదిగ, ఆగస్టీన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో బసవేశ్వరుని ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు.

# చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

**◈ పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు....**

**◈ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర....**

**◈ ఎంపీయూపిఎస్ ఉపాధ్యాయుడు మధుసూదన్ ఉద్యోగ విరమణలో డా తులసిరం రాథోడ్....**






**జహిరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** మనం చేసిన సేవలే మనకు ఉన్నంతంగా, చిరస్థాయిగా నిలుపుతాయని పీఆర్టియూ టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు అన్నారు. పట్టణంలోని పద్మశాలి భవన్ లో ఎంపీయూపీఎస్ నెం. 1 పాఠశాల ఉపాధ్యాయుడు మధుసూదన్ పదవీవిరమణ సన్మాన సభ పీఆర్టియు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామిదాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు, సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు డా. తులసిరామ్ రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుల ప్రభు మాట్లాడుతూ మనం చేసిన సేవలే సమాజంలో గుర్తింపును ఇస్తాయని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు అన్నారు. ఉద్యోగులకు పదవీవిరమణ అనేది సహజమని, విద్యార్థులను తీర్చిదిద్దాడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని, సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక స్థానం, గౌరవం ఉందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని పిఆర్టియు టిఎస్ సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు డా తులసిరామ్ రాథోడ్ అన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్, మొగుడం పల్లి, రాయికోడ్ మండలల విద్య అధికారులు మాణయ్య, జాఫర్ అలీ, నర్సింలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి పటేల్ రాజేందర్ రావు, రిటైర్డ్ ఏంఈఓ బస్వరాజ్, అశోక్, పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధన్నూరు శ్రీనివాస్, వరాలు, సురేందర్, విట్టల్, అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్, జిహెచ్ఏం లు వేంకటేశం, నగేష్, మల్లన్న యూనియన్ జహీరాబాద్ అర్బన్ అధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి తుకారామ్ చవ్వాణ్, రూరల్ అధ్యక్షులు బాగయ్య, ప్రధాన కార్యదర్శి అశోక్, మొగుడం పల్లి అధ్యక్షులు అర్జున్ చవ్వాణ్, టిఫిటిఎఫ్ నాయకులు జగదీశ్వరయ్య, సంజీవ్ కుమార్ గౌడ్ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## హుగ్గెల్లిలో ఘనంగా బసవ జయంతి వేడుకలు

**బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసిన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం...**



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని హుగ్గెల్లి గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం గ్రామ చౌరస్తాలో ఉన్న బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొని బసవేశ్వరుని ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువలు బసవేశ్వరుని బోధనల సారమని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరించాలని పిలుపునిచ్చారు. సీడీసీ మాజీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, కౌన్సిలర్లు నామా రవికిరణ్, విశ్వేశ్వర్, ఆర్. సుభాష్, జి. నర్సింలు, సుభాష్ రావు తదితరులు పాల్గొని బసవేశ్వరునికి నివాళులు అర్పించారు.
గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేడుకల్లో భక్తి కార్యక్రమాలు, సామాజిక సందేశాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. చివరగా బసవేశ్వరుని చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు.

## హుగ్గెల్లిలో ఘనంగా బసవేశ్వర 893వ జయంతి వేడుకలు

**◈ వివక్షతకు తావులేని సమాజ స్థాపన కోసం పోరాడిన మహాయోధుడు బసవేశ్వరుడు...**

**◈ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మాణిక్ రావు...**



**జహీరాబాద్ వెలుతురు, ఏప్రిల్ 20:** మహాత్మా శ్రీ బసవేశ్వర 893వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని హుగ్గెల్లి గ్రామ చౌరస్తాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ, "వివక్షతకు తావులేని సమానత్వ సమాజం కోసం పోరాడిన మహాయోధుడు బసవేశ్వరుడు" అని కొనియాడారు. సమాజంలో కుల, మత, వర్గ వివక్షలను నిర్మూలించి సమాన హక్కులు అందరికీ కల్పించాలన్న ఆశయంతో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. బసవేశ్వరుని బోధనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. యువత బసవేశ్వరుని సిద్ధాంతాలను తెలుసుకుని సమాజ నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, హోతి బి గ్రామ సర్పంచ్ మచ్చేందర్, కౌన్సిలర్లు గౌస్ గౌరీ, విశ్వేశ్వర్, నాయకులు రేకుల్గి సుభాష్, చిన్న రెడ్డి, మడపతి శివకుమార్ తదితరులు పాల్గొని బసవేశ్వరునికి నివాళులు అర్పించారు. చివరగా బసవేశ్వరుని చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మానసిక సమస్యలతో బాధపడుతున్న యువతి అదృశ్యం

**◈ మూడుసార్లు తప్పిపోయిన ఘటన మళ్లీ పునరావృతం...**

**◈ చిరాగ్‌పల్లి పోలీసుల దర్యాప్తు ప్రారంభం....**

**◈ సమాచారం అందించాలని ప్రజలకు చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి...**



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** సంగారెడ్డి జిల్లా చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. బుచినెల్లి గ్రామానికి చెందిన సత్వార్ నస్రీన్ (19) అనే యువతి అనుమానాస్పద పరిస్థితుల్లో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, నస్రీన్ చిన్నప్పటి నుండి మానసిక సమస్యలతో బాధపడుతూ అప్పుడప్పుడు అసహజంగా ప్రవర్తించేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 16వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళ ఆమె బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. గతంలో కూడా ఇదే విధంగా మూడు సార్లు ఇంటి నుండి వెళ్లిపోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అప్పుడు చిరాగ్‌పల్లి పోలీసులు మిస్సింగ్ కేసులు నమోదు చేసి ఆమెను క్షేమంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. తాజాగా యువతి తల్లి సత్వార్ షబానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో, ఎవరైనా నస్రీన్ గూర్చి సమాచారం తెలిసినవారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా చిరాగ్‌పల్లి పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 20** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఐ డి ఓ సి,కార్యాలయంలోబీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీ విక్టర్ గారు మరియు శ్రీ మధు మోహన్ గారు మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ, మహాత్మ బసవేశ్వరుడు (1134ఉ1196) 12వ శతాబ్దానికి చెందిన గొప్ప భారతీయ తత్వవేత్త, సంఘ సంస్కర్త, కవి మరియు లింగాయత్ ధర్మ స్థాపకుడు అని పేర్కొన్నారు. కులవ్యవస్థ, లింగ వివక్షత మరియు మూఢనమ్మకాలపై పోరాడి, 'అనుభవ మంటపం' ద్వారా సమానత్వం, సత్యం మరియు శ్రమ గౌరవాన్ని ప్రచారం చేసిన మహనీయుడు అని వివరించారు.

'కాయకవే కైలాస' (కష్టపడి పనిచేయడమే కైలాసం) అనే సందేశంతో శారీరక శ్రమకు, నిజాయితీకి ప్రాధాన్యత ఇచ్చిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే బహుజన సంఘాల నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ , బి.సి. అభివృద్ధి అధికారి శ్రీ జయరాజ్



సహాయ అభివృద్ధి అధికారి శ్రీ చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, బి.సి. నాయకులు నాగరాజు, లింగాయత్ సమాజ ప్రతినిధులు కపిల ప్రభాకర్ గారు మరియు ఇతర నాయకులు అశ్వక్, నరేష్,శాంతయ్య, స్వప్న, పవన్ తదితరులు, జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 141 దరఖాస్తులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 20**ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ సోమవారం కలెక్టటేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అర్జీదారుల నుండి 141 దరఖాస్తులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఆయన, సంబంధిత శాఖాధికారులతో వాటిని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..




**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 20:**లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం భాగ్యనగర్, న్యూ లేబర్ అడ్డాలో గల హరిహర క్లినిక్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్ పరీక్షలను , నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందజేశారు. డా. రవికాంత్, ఫిజీషియన్ పర్యవేక్షణలో టెక్నీషియన్ జి. రవికుమార్ ల పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డి. తిరుపతి రెడ్డి, సెక్రటరీ జి. చంద్రశేఖర్, లయన్ ఇ. రమేష్, జిఎల్‌టి కోఆర్డినేటర్ లయన్ ఎం. సత్యనారాయణ రావు పిఆర్‌సి, లయన్ ఎస్. మనోహర చారి పిపి, లయన్ ఎం. మహేందర్ విపి, లయన్ ఎస్. తిరుపతి, లయన్ ఇ. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపటాన్ని పట్టుకుని రోడ్డుపై నిలబడిన చిన్నారి.. బస్సు ఆపి పలకరించిన కేసీఆర్



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఓ చిన్నారి ప్రేమను చాటుకుంది. జగిత్యాలలో ప్రజా ఆశీర్వాద సభ అనంతరం ఆయన తన బస్సులో వెనుదిరిగారు. భారీ కాన్వాయ్‌తో వెళుతుండగా, పట్టణంలోని ఒక క్రాస్ రోడ్డు వద్ద ఓ చిన్నారి కేసీఆర్ చిత్రపటాన్ని పట్టుకుని ఆయనను చూసేందుకు నిలబడింది. చిన్నారి తన కోసం వేచి చూస్తుండటాన్ని గమనించిన కేసీఆర్, బస్సు ఆపి ఆమెను ఆప్యాయంగా పలకరించారు.చిన్నారిని చూసిన కేసీఆర్, డ్రైవర్‌తో బస్సు ఆపమంటూ చేయితో సంజ్ఞ చేశారు. ఆమె చేతిలోని చిత్రపటాన్ని తీసుకురావాలని తన వద్ద ఉన్నవారిని పురమాయించారు. తన ఫొటోను చూసి ముచ్చటపడిన కేసీఆర్, బస్సు వెలుపల అద్దంలో నుంచి చూస్తున్న పాపను ఆప్యాయంగా పలకరించారు.

# ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థులకు మెరుగైన ఫలితాలు ...






Dr.Pidishetti Sampath, Principal

### మైనార్టీ గురుకుల కళాశాలను విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి... మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పడిశెట్టి సంపత్...

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 20:**తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన 2026 విద్య సంవత్సరానికి సంబంధించిన ప్రథమ , ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల మానకొండూర్ బాలుర -1 ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. ఎంపీసీ / బైపీసీ విభాగంలో హుజురాబాద్ బాలుర కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో ఎన్.రాజకుమార్ స్వామి 948 /1000 , అంజన్న 900 /1000 ఎం.రాహుల్ 916 /1000 , శ్రీనాథ్ రెడ్డి 913 /1000 అలాగే ప్రథమ సంవత్సరంలో మొహమ్మద్ హనీఫ్ 447 /470 , మొహమ్మద్ సమీర్ 445 /470 , షేర్ ఖాన్ 431 /440 , పి.రోహిత్ 431 /440 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో మానకొండూర్ బాలుర కళాశాలలో ప్రథమ సంవత్సరంలో మనోజ్ 460 /500 , ఎండీ. రెహాన్ 446 /500 , రాజేష్ 442 /500 , ఎం.సాగర్ 433 /500 ద్వితీయ సంవత్సరంలో ఎండీ. అష్రాఫ్ 866 /1000 , సి.హెచ్ చందు 857 /1000 , డి.అభిషేక్ 828 /1000 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. అదేవిధంగా బాలికల కళాశాలల్లో కరీంనగర్ గర్ల్స్ -2 ఎంపీసీ / బైపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరంలో తబస్సుమ్ లారా 988 /1000 ,అఫ్రీన్ ఫాతిమా 982 /1000, సాజిదా 981 /1000 ఆలాగే 900 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు సంఖ్య గణనీయంగా ఉన్నారని ప్రథమ సంవత్సరంలో అలీజా మరియం 459 /470 , మెహరోజ్ తంకీన్ 458 /470 , షైక్ సుహానా 450 /470 లతో 400 పైగా మార్కులు సాధించిన వారు 30 మంది ఉన్నారని ప్రిన్సిపాల్ ఎన్. సరిత ఈ సందర్భంగా తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో చొప్పదండి బాలికల కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో జాస్మిన్ 965 /1000 , మౌనిక 959 /1000 , పావని 957 /1000 , శిరీన్ 950 /1000 , రుత్విక 933 /1000 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ జి.వారుణీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి , ఉపాధ్యాయుల అంకితభావం, క్రమశిక్షణతో కూడిన విద్య విధానం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. మైనారిటీ గురుకులాల కో ఆర్డినేటర్ రమేష్ లాల్ హత్కర్, విజిలెన్సు అధికారులు ఎం.డి . అక్రమ్ పాషా, ఇంతియాజ్ అలీ , అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం.డి మీరాజ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మైనారిటీ గురుకులాల సొసైటీ అధ్యక్షులు ఫహీమ్ ఖురేషి, సెక్రటరీ బి. షఫీఉల్లా , డి.ఐ .ఓ సుభాన్ లకు ప్రిన్సిపాళ్లు కృతజ్ఞతలు తెలిపారు.మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని ఇట్టి అవకాశాన్ని మైనారిటీలు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 7995057932 కు సంప్రదించాలని కోరారు.

# ఏం జరగబోతోంది..!!?

### సవాళ్లు.. ప్రతి సవాళ్లతో.. రగులుతున్న ఆలేరు రాజకీయం..!!
### చల్లూరు క్రషర్ వివాదంపై ఎమ్మెల్యే బీర్ల బహిరంగ చర్చకు రావాలంటూ ఇటీవల బిఆర్ఎస్ నేతల సవాల్..
### బిఆర్ఎస్ నేతల స్థాయికి తామే ఎక్కువ ...అంటూ కాంగ్రెస్ నేతల ఫైర్
### కలెక్టరేట్లో చల్లూరు క్రషర్ వివాదంపై బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు
### చల్లూరు క్రషర్ ప్రాంతానికి యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతల పర్యటన..!??
### చల్లూరు క్రషర్ వివాదంపై వాస్తవాలు వెల్లడించి ... ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్లపై బిఆర్ఎస్ నేతల దుష్ప్రచారాన్ని అరికట్టడానికే చల్లూరు పర్యటన అంటున్న... యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ...






**యాదగిరిగుట్ట , ఏప్రిల్ 20 వెలుతురు** సవాళ్లు , ప్రతి సవాళ్లతో ఆలేరు రాజకీయాలు రగిలిపోతున్నాయి. చల్లూరు క్రషర్ వివాదంలో తనకు ఎలాంటి సంబంధం లేదని, తనకు ఏమాత్రం సంబంధం లేకున్నా బిఆర్ఎస్ నేతలు దురుద్దేశంతో తనపై లేనిపోని అవాస్తవాలు ప్రచారం చేస్తూ, నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారంటూ ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇటీవల ప్రకటించారు. కాగా పలువురు బిఆర్ఎస్ నేతలు ఇటీవల చల్లూరు క్రషర్ విషయంలో ఎమ్మెల్యే బీర్లకు సంబంధం ఉందంటూ ప్రకటనలు చేశారు . మరోవైపున బిఆర్ఎస్ నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి చల్లూరు క్రషర్ అక్రమ మైనింగ్ ఇతర వివాదాల పై ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు . చల్లూరు క్రషర్ వివాదం లో వాస్తవాలు వెల్లడించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూడా ఇందుకు సిద్ధం కావాలని ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. దీంతో ఒక్కసారిగా బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఆ వెను వెంటనే ఆలేరు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు బిఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వార్డు సభ్యుడుగా కూడా గెలవలేని కల్లూరి రామచంద్రారెడ్డి లాంటివారు తమ ఎమ్మెల్యేకు సవాలు విసురుతారా ? ఖబడ్దార్ అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కల్లూరు రామచంద్రారెడ్డి లాంటి నాయకుడికి సమాధానం చెప్పడానికి కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్త చాలు... అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత కొన్ని రోజులుగా ఈ వివాదం రోజురోజుకు ముదిరి పాకాన పడుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని తీవ్రమైన ఉత్కంఠత నెలకొంది. ఈ అంశంపై ఆలేరు రాజకీయాలలో బి ఆర్ ఎస్, కాంగ్రెస్ మధ్య రోజురోజుకు వేడి రాజుకుంటోంది. కాగా సోమవారం బిఆర్ఎస్ నేతలు కల్లూరు రామచంద్రారెడ్డి, కర్రె వెంకటయ్య తదితర నాయకుల ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు చల్లూరు క్రషర్ వివాదం ఇతర అంశాలపై ఫిర్యాదు చేసేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లారు. ఒకానొక దశలో కలెక్టరేట్లోకి వారిని అనుమతించకపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు గేట్లను తోసుకొని మరి వెళ్లి కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు చల్లూరు క్రషర్ వివాదం ఇతర అంశాలపై ఫిర్యాదు చేశారు. తక్షణమే ఈ అంశంపై అధికారులు లోతైన విచారణ నిర్వహించి చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు .దీంతో కొద్దిసేపు కలెక్టరేట్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు అప్రమత్తమయ్యారు. బిఆర్ఎస్ నేతల దుష్ప్రచారానికి అడ్డుకట్ట వేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రకటించారు . ఈ నేపథ్యంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు ప్రజా ప్రతినిధులు, మహిళా నేతలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ వివాదానికి కేంద్రమైన చల్లూరు క్రషర్ ప్రాంతానికి తరలి వెళ్లేందుకు సిద్ధమయ్యారు . ఈ మేరకు యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ మాట్లాడుతూ 50 వేల మెజారిటీతో ఎమ్మెల్యేగా రికార్డు స్థాయిలో విజయం సాధించిన తమ నాయకుడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్థాయి ఎక్కడ ?... వార్డు మెంబర్గా కూడా గెలవలేని బీఆర్ఎస్ నాయకుల స్థాయి ఎక్కడ ? అంటూ ప్రశ్నించారు. తామంతా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరం కలిసి రాజపేట మండలం చల్లూరు క్రషర్ ప్రాంతాన్ని సందర్శించి వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తామని అన్నారు . క్రషర్ యజమానులను కలిసి ఈ క్రషర్ను ఎప్పుడు ప్రారంభించారు ? ఇందులో ఎవరెవరికి భాగస్వామ్యం ఉంది ? అనుమతులు ఎవరి నుంచి వచ్చాయి ? అనే వివరాలను పూర్తిస్థాయిలో తెలుసుకొని ప్రజలకు, మీడియాకు తెలియజేస్తామని చెప్పారు. బిఆర్ఎస్ నేతలు తమ నాయకుడు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై చేస్తున్న దుష్ప్రచారాన్ని అడ్డుకొని తీరుతామని ప్రకటించారు. బిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ కార్యకర్తలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె స్పష్టం చేశారు. వార్డు సభ్యులుగా కూడా గెలవలేని బిఆర్ఎస్ నాయకులు తమ నాయకుడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై లేనిపోని విమర్శలు చేయడం సరి అయింది కాదని, వారికి



తగిన విధంగా బుద్ధి చెప్తామని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇలాగే ప్రవర్తిస్తే వారిని గ్రామాలలో తిరగకుండా అడ్డుకొని తరిమికొడతామని ప్రకటించారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోననే తీవ్రమైన ఉత్కంఠత నెలకొంది. ఒకవైపున బిఆర్ఎస్ నాయకులు రోజుకో ప్రకటన చేస్తూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై విమర్శలు చేస్తూ కలెక్టరేట్లో ఫిర్యాదు చేయడంతో రాజకీయ దుమారం చేలరేగుతోంది. మరోవైపున యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు చల్లూరు క్రషర్ పర్యటనకు సిద్ధం కావడంతో పరిస్థితి మరింత ఉత్కంఠ భరితంగా మారుతోంది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆలేరు నియోజకవర్గం ప్రజలు, రాజకీయ పరిశీలకులు ఉత్కంఠగా పరిశీలిస్తున్నారు. కాంగ్రెస్ నేతల చల్లూరు క్రషర్ పర్యటన తర్వాత బి ఆర్ ఎస్ నేతలు ఎలా స్పందిస్తారు అసలు ఈ మొత్తం వ్యవహారంపై ఏం జరుగుతుందోననే అంశంపై ఆసక్తికరమైన చర్చ ప్రస్తుతం హాట్ హాట్ గా కొనసాగుతోంది .

**పుట్ట హనుమంత్ ( సీనియర్ జర్నలిస్టు )**

# దక్షిణాది సీట్లు ఖచ్చితంగా తగ్గిపోతాయి

పెద్దిరెడ్డి రవికిరణ్, బిజెపి
రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆంధ్ర ప్రదేశ్

**విజయవాడ వెలుతురు ఏప్రిల్ 20:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా అటు మహిళలకి 33% చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని అలాగే ఇటు దక్షిణాది రాష్ట్రాల ప్రజల చిరకాల కోరికని తీర్చాలని ఆకాంక్షిస్తూ దానికి కాంగ్రెస్, డిఎంకె, టీఎంసీ తదితర ఇండి కూటమి పార్టీలు వ్యతిరేకంగా ఓటు వేసి దేశవ్యాప్త మహిళలతో పాటు దక్షిణాది రాష్ట్రాల లోక్సభ, శాసనసభ స్థానాలను తగ్గిస్తూ ఆ ప్రజల గుండెల్లో గుణపాన్ని గుచ్చారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పదేళ్లకోసారి చేసే జనగణన తర్వాత నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ ఏర్పాటుచేసి జనాభా ప్రాతిపదికన ఏఏ రాష్ట్రాలకి ఎన్ని లోక్సభ స్థానాలు ఉండాలి ఆయా రాష్ట్రాలలో ఎన్ని శాసనసభ స్థానాలు ఉండాలి అలాగే ఏ ఏ నియోజకవర్గాలు ఎస్సీ నియోజకవర్గాలుగా ఎస్టీ నియోజవర్గాలుగా ఉండాలో ఖరారు చేస్తారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ కమిషనర్ గా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్ లేక సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిలు చైర్మన్గా వ్యవహరిస్తారు. ఇది భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో రచించిన భారత రాజ్యాంగంలోని అంశం. స్వతంత్ర భారతదేశంలో 1951 లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 489 లోక్సభ స్థానాలకి పోటీ జరిగింది. ఆ తర్వాత ప్రతి పదేళ్లకి జరిగిన జనగణన ఆధారంగా లోక్సభ స్థానాలు పెరుగుతూ వచ్చాయి. 1971 జనగణ తర్వాత దక్షిణ భారతదేశ రాష్ట్రాలకి కొత్త సమస్య వచ్చి పడింది. అదేమిటంటే భారత ప్రభుత్వం కుటుంబ నియంత్రణ పాటించాలని తద్వారా దేశ ప్రగతికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు ఆదేశించారు. దాన్ని దక్షిణ భారతదేశ ప్రజలు తూచా తప్పకుండా పాటిస్తూ దేశ క్షేమం కోసం కుటుంబ నియంత్రణ పాటించి పిల్లలని కనడం తగ్గించారు.



దీని కారణంగా దక్షిణ భారతదేశ రాష్ట్రాల జనాభా తగ్గిపోయింది కానీ ఉత్తర భారత దేశ ప్రజలు దాన్ని పాటించక వారి జనాభా పెరిగిపోయింది. ఇది 1971 జనగణలో బయటపడటం దాని ఆధారంగా నియోజవర్గాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ దక్షిణ భారతదేశ రాష్ట్రాల లోక్సభ స్థానాలు తగ్గించి ఉత్తర భారత దేశ లోక్సభ స్థానాలు పెంచవలసిన పరిస్థితి ఏర్పడింది. అప్పుడు దక్షిణ భారతదేశ రాష్ట్రాల ప్రతినిధులు ప్రజలు దీన్ని పూర్తిగా వ్యతిరేకించారు.

దేశ శ్రేయస్సు కోసం కుటుంబాన్ని పాటిస్తే ప్రోత్సహించవలసింది పోయి మమ్మల్ని శిక్షిస్తారా అని ఉద్యమం చేయడం జరిగింది. పరిస్థితిని చల్లపరచడానికి అప్పుడు ఉన్న ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి దేశంలో లోక్సభ స్థానాలు 543 కి ఫ్రిజ్ చేసి 2001 సంవత్సరం వరకు ఈ సంఖ్య అలాగే ఉంచాలని ఆ తర్వాత పరిస్థితి బట్టి సమీక్షించాలని చట్టం చేశారు. 2001 లో ఉన్న అటల్ బిహారీ వాజ్పేయి గారి ప్రభుత్వం కూడా ఈ ఫ్రిజ్ ని 2026 సంవత్సరం వరకు కొనసాగించాలని చట్ట సవరణ చేశారు.

1971లో భారత దేశ జనాభా 55 కోట్లు అప్పుడున్న లోక్సభ స్థానాలు దేశంలో 543 ఈరోజు దేశంలో జనాభా 140 కోట్లు పైచిలుకు ఇప్పుడున్న లోక్సభ స్థానాలు కూడా 543 అంటే గడచిన 55 ఏళ్లగా భారతదేశ జనాభా మూడు రెట్లు పెరిగిపోయినప్పటికీ లోక్సభ నియోజకవర్గ స్థానాలు, శాసనసభ స్థానాలు పెరగలేదు పెరగలేదు. ఒక నియోజకవర్గంలో జనాభా మూడు రెట్లు పెరిగిపోతే ఆ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యుడిగాని శాసనసభ్యుడుగాని ఏరకంగా సేవలు ప్రజలకి అందించగలడు? ఇది ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకి విరుద్ధం.

ఐదు దశాబ్దాల పైచిలుకుగా ఉన్న ఈ దీర్ఘకాలిక సమస్యకి ప్రధాని నరేంద్ర మోడీ గారు ఒక చక్కటి పరిష్కార మార్గం చూపారు. సీట్ల పెరుగుదల తగ్గుదల జనాభా ప్రాతిపదికన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకి అన్యాయం జరుగుతుంది కాబట్టి ఇక జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచడం కాకుండా ఇప్పుడున్న సీట్లు అటు లోక్సభ ఇటు శాసనసభ స్థానాలు అన్ని రాష్ట్రాలకి సమానంగా 50% పెంచేద్దాం అని ఒక అద్భుత ప్రతిపాదన చేశారు. అంటే లోక్సభ స్థానాలు 850 కి పెంచుతారు అలాగే శాసనసభ స్థానాలు కూడా ఆయా రాష్ట్రాల్లో 50% పెరిగిపోతాయి. ఇది ప్రధానంగా జనాభా తగ్గిపోతున్న దక్షిణాది రాష్ట్రాలకి మోడీ ఇచ్చిన ఒక అద్భుత వరం. ఈ వరాన్ని 131 వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్ కి తీసుకొస్తే కుట్రతో కుళ్ళిబుద్ధితో కాంగ్రెస్ డిఎంకె వారి కూటమి పార్టీలు అబద్ధాలు అసత్యాలు చెప్పి మోదీ వరాన్ని రాష్ట్ర ప్రజలకి అందనివ్వకుండా చేయడం దుర్మార్గం.

కాంగ్రెస్ పార్టీ మూర్ఖపు వ్యవహారం కారణంగా ఈరోజు దక్షిణాది రాష్ట్రాల లోక్సభ శాసనసభ స్థానాలు తగ్గిపోతున్నాయి అదెలా అంటే. 2026 జనగణ తర్వాత రాజ్యాంగబద్ధంగా నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ ఏర్పాటు అయిపోతుంది. 543 లోక్సభ స్థానాలని 2026 జనాభా ప్రాతిపదికన దేశవ్యాప్తంగా పంచవలసిన పరిస్థితి వస్తుంది. సహజంగానే దక్షిణాది రాష్ట్రాల జనాభా తక్కువగా ఉంటుంది ఉత్తరాది రాష్ట్రాల జనాభా ఎక్కువగా ఉంటుంది. దీని కారణంగా దక్షిణాది రాష్ట్రాల లోక్సభ స్థానాలు కచ్చితంగా తగ్గిపోనున్నాయి. ఉదాహరణకి 2011 జనగణన లెక్కలు మనం తీసుకొని చూస్తే ఆంధ్రప్రదేశ్లో లోక్సభ స్థానాలు 25 ఉంటే అది 20కి తగ్గిపోతాయి, తెలంగాణ 17 లోక్సభ స్థానాలు 14 కి పడిపోతాయి, తమిళనాడు 39 స్థానాలు 31కి పడిపోతాయి, కేరళ 20 స్థానాలు 12కి పడిపోతాయి, కర్ణాటక 28 స్థానాలు 26 కి పడిపోతాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఇంత ఘోర నష్టం జరుగుతుంటే 2026 జనాభా లెక్కలు వస్తే లోక్సభ స్థానాలు మరింతగా పడిపోవడం ఖాయం. దానితో పాటే శాసనసభ స్థానాలు కూడా తగ్గిపోతాయి. అదెలా అంటే. ఉదాహరణకి రాష్ట్రంలో 25 లోక్సభ స్థానాలకి ఒక్కో లోక్సభ స్థానానికి 7 శాసనసభ స్థానాలు చొప్పున మొత్తం రాష్ట్రంలో 175 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఒకవేళ లోక్సభ స్థానాలు 20 కి పడిపోతే తదనుగుణంగా ఒక్కో లోక్సభ స్థానానికి ఏడు చొప్పున ఆ సంఖ్య 140కి పడిపోయి ప్రమాదముంది. తగ్గిపోగా మిగిలిన స్థానాలలో మహిళలకి 33% రిజర్వేషన్ కల్పించాలి. దీనితో ఒక గందరగోళ పరిస్థితి ఏర్పడటం జరుగుతుంది. రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్, డీఎంకే, సమాజ్వాది పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ తదితర ఇండి పక్ష పార్టీలు వారి నేతల మూర్ఖపు వైఖరి కారణంగా దేశవ్యాప్త మహిళలు, దక్షిణాది రాష్ట్రాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు దేశ ప్రజల శ్రేయస్సుని దృష్టిలో పెట్టుకుని మహిళలకి న్యాయం జరగాలని, దక్షిణాది రాష్ట్రాలకు కూడా న్యాయం జరగాలి అని అన్ని విధాలుగా ఆలోచించి కనివిని ఎరుగని ఒక చారిత్రాత్మక పరిష్కారం మార్గం చూపితే దాన్ని ప్రజలకి అందనివ్వకుండా చేసిన రాబందులుగా ఈ విపక్ష నేతలు దేశ చరిత్రలో చరిత్ర హీనులుగా మిగిలి పోవటం తథ్యం.

## దేశంలోని మహిళలకు బిజెపి తీవ్ర అన్యాయం చేస్తుంది...

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శర్మ



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** మహిళా రిజర్వేషన్ విషయంలో బిజెపి ప్రభుత్వం బారతియ మహిళ లను మెసం చేస్తుంది అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శర్మ ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు –మోసమా? మాయమాటల రాజకీయమా?

**సోదరీమణులారా, సోదరులారా...**

ఈ రోజు మనం ఒక కీలకమైన ప్రశ్న అడగాలి –
మహిళల సాధికారత పేరుతో దేశాన్ని మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందా?
కేంద్ర ప్రభుత్వం గొప్పగా ప్రకటించిన నారి శక్తి వందన్ అధినియం వాస్తవంగా మహిళలకు న్యాయం చేస్తున్నదా? లేక ఇది ఒక రాజకీయ నాటకమా?

**నిజాలు చెబుతున్నాయి...**

**ఈ దేశంలో:**

- లోక్సభలో మహిళలు కేవలం 14% మాత్రమే!
- రాష్ట్ర అసెంబ్లీలలో 10% కూడా లేరు!

ఇంత పెద్ద అసమానత ఉన్నప్పుడు, వెంటనే రిజర్వేషన్ ఇవ్వాల్సింది కాదా?
కానీ ప్రభుత్వం ఏం చేసింది?

**చట్టం తీసుకొచ్చింది... కానీ అమలు?**

- "జనగణన తర్వాత..."
- "Delimitation in India తర్వాత..."

**అంటే ఏమిటి?**

ఈరోజు కాదు... రేపు కాదు ఇంకా 6-7 సంవత్సరాల తర్వాత!

**నేను అడుగుతున్నాను...**

- ఇది మహిళల కోసం తీసుకొచ్చిన చట్టమా? లేక ఎన్నికల కోసం వేసిన ఎత్తుగడా?
- మహిళలకు హక్కులు ఇప్పుడే ఇవ్వలేరా?
- ఎందుకు భవిష్యత్తు పేరుతో వాయిదా?

**అసలు గుట్టు ఇదే!**

**డిలిమిటేషన్ తర్వాత:**

- కొన్ని రాష్ట్రాలకు సీట్లు పెరుగుతాయి
- కొన్ని రాష్ట్రాలకు తగ్గుతాయి
- మరి ఈ బిల్లును దానికి కట్టిపడేయడం ఎందుకు?
- మహిళల హక్కులు ముఖ్యమా? లేక రాజకీయ లెక్కలు ముఖ్యమా?

**ఇది నిజంగా మహిళల పట్ల న్యాయమా?**

సోదరీమణులారా...
మీ ఓట్లు ఇప్పుడే కావాలి కానీ మీ హక్కులు?

- "కొన్ని సంవత్సరాల తర్వాత చూస్తాం" అంటున్నారు!
- ఇది న్యాయమా? లేక స్పష్టమైన మోసమా?

**మనం మౌనం వహిస్తామా?**

- మహిళల పేరుతో రాజకీయాలు చేయడాన్ని సహిస్తామా?
- ఖాళీ హామీలతో మోసపోవాలా?
- లేదా –ఇప్పుడే హక్కులు కావాలని గట్టిగా డిమాండ్ చేయాలా?

**చివరి మాట**

మహిళల సాధికారత అంటే మాటల్లో కాదు–చర్యల్లో ఉండాలి!
వెంటనే అమలు కాని చట్టం... ప్రజల నమ్మకాన్ని మోసం చేసే సాధనం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. దేశంలో బిజెపి పార్టీ అధికారంలో ఉండగా ఈ బిల్లు ఆమోదం పొందదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి అమలు చెయ్యకుండా బిజెపి ప్రభుత్వం తమ సొంత ప్రయోజనాల కోసం మాత్రమే మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చిందని ఆరోపించారు. ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో అడ్డుకుంటుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బిజెపి తన మీడియా సంస్థలను ఉపయోగించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వడం ద్వారా తమ పార్టీకి నష్టం జరుగుతుందని బావించి మహిళా బిల్లును డిలిమిటేషన్ తొ ముడిపెట్టి బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం ద్వారా బారత మహిళల్నీ మోసం చేసే ప్రయత్నం చేసిందని బిజెపి పార్టీ చేస్తున్న మోసం మహిళా మనులు కూడా అర్థం చేసుకోవాలని కోరారు.

## "అక్షయ తృతీయ సందర్భంగా స్కోప్ సంస్థ జిల్లా యంత్రాంగంతో కలిసి బాల్య వివాహాల నివారణకు "విజిలెన్స్ డే"ను నిర్వహించింది"














**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20 :** సంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) అక్షయ తృతీయ సందర్భంగా విజిలెన్స్ డేను నిర్వహించింది. బాల్య వివాహాల నిరోధక అధికారులైన సి ఎం పి ఓ లు , ఆశా యూనిట్లు కూడా ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ, జిల్లాల వ్యాప్తంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు తమ మద్దతును వ్యక్తం చేశాయి. స్కోప్, జిల్లా యంత్రాంగం, పంచాయతీలు, పాఠశాలలు మరియు మత నాయకులతో కలిసి బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలను పాఠశాలలు, గ్రామాలు, పంచాయతీల్లో నిర్వహించారు.

ఈ కార్యక్రమాల ద్వారా వేలాది మంది ప్రజలకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రమాణాలు చేయించారు. ముఖ్యంగా అక్షయ తృతీయ వంటి శుభదినాలు, వివాహాల సీజన్లలో ప్రత్యేక నిరోధక చర్యలను ప్రభుత్వం, యంత్రాంగం సహకారంతో చేపడుతోంది. స్కోప్ సంస్థ, దేశవ్యాప్తంగా 250కి పైగా సంస్థలతో కలిసి పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రెన్ (జె ఆర్ సి) నెట్వర్క్లో భాగస్వామి సంస్థగా ఉంది.

ఈ ప్రచార కార్యక్రమాల విజయంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ స్కోప్ ఎన్ జి ఓ డైరెక్టర్ డా. బండి సాయన్న మాట్లాడుతూ, "బాల్య వివాహం ఒక తీవ్రమైన నేరం. అక్షయ తృతీయ వంటి శుభ సందర్భాల పేరుతో లేదా మతపరమైన కారణాలతో దీనిని సమర్థించలేము. జిల్లా యంత్రాంగం, పౌర సమాజ సంస్థల అప్రమత్తత వల్ల ఈ రోజున జరిగే బాల్య వివాహాల సంఖ్య గణనీయంగా తగ్గింది. అయితే ఈ ఆచారాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది" అన్నారు.

ఇంకా ఆయన మాట్లాడుతూ, కొన్ని సంవత్సరాల క్రితం వరకు బాల్య వివాహం బాల్య వివాహ నిరోధక చట్టం (పి సి ఎం ఏ), 2006 ప్రకారం శిక్షార్హమైన నేరమని చాలా మందికి తెలియదన్నారు. ఈ చట్టం ప్రకారం, ఇలాంటి వివాహాలలో పాల్గొనడం లేదా సేవలు అందించడం చేసిన వారిపై రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు. ఇందులో పెళ్లి కూతురు కుటుంబ సభ్యులు మాత్రమే కాకుండా, కేటరింగ్ సిబ్బంది, డెకరేటర్లు, స్వీట్లు తయారు చేసే వారు, పూల వ్యాపారులు, బ్యాండ్ కళాకారులు, ఫంక్షన్ హాల్ యజమానులు, అలాగే పెళ్లిని నిర్వహించే పూజారులు, మౌల్వీలు కూడా శిక్షార్హులుగా పరిగణించబడతారు.

అయితే, ఇటీవల నిర్వహించిన విస్తృత అవగాహన కార్యక్రమాల వల్ల పరిస్థితి మెరుగుపడింది. ప్రజలు ఇప్పుడు బాల్య వివాహాల గురించి సమాచారం అందిస్తూ, ప్రభుత్వ యంత్రాంగం కూడా వెంటనే చర్యలు తీసుకుంటోంది. ఇది ఒక ముఖ్యమైన మార్పుగా భావించవచ్చు. 2030 కంటే ముందే ఈ జిల్లాలను బాల్య వివాహ రహితంగా మార్చగలమనే నమ్మకం వ్యక్తమవుతోంది.

జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రెన్ సంస్థ, 250కి పైగా భాగస్వామి సంస్థలతో కలిసి దేశవ్యాప్తంగా 450కి పైగా జిల్లాల్లో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రచారం నిర్వహిస్తోంది. ఇప్పటివరకు ఈ నెట్వర్క్ ఐదు లక్షలకు పైగా బాల్య వివాహాలను అడ్డుకుంది.

## కలిసికట్టుగా పనిచేస్తే

# కరీంనగర్ అభివృద్ధిని ఆపే నాథుడే ఉండరు

**ఇక గల్లీ రోడ్లపై దృష్టి పెడుతున్నాం**
**అతి త్వరలో గల్లీగల్లీలో గుంతలు పడ్డ రోడ్ల స్థానంలో**
**నూతన రోడ్ల పనులు ప్రారంభిస్తాం**
**కరీంనగర్ చెరువులను మినీ పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం**
**మురుగు నీరు చెరువుల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటాం**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**
**మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి కరీంనగర్ చెరువుల సుందరీకరణ పనులకు శంకుస్థాపన**
**మూడు చెరువుల పునరుజ్జీవానికి రూ.5.82 కోట్లు విడుదల**
**పనులు పూర్తయితే అందంగా మారనున్న చెరువులు**





**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 20:**రాజకీయాలు, పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ లో అభివృద్ధిని అడ్డుకునే నాథుడే ఉండబోరని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మెయిన్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. ఇకపై గల్లీ గల్లీలో గుంతలు పడ్డ రోడ్లపై ద్రుష్టి సారించామన్నారు. అతి త్వరలోనే గల్లీల్లో నూతన రోడ్లను నిర్మిస్తామని వెల్లడించారు. కరీంనగర్ లోని కొత్తపల్లి, తీగలగుట్టపల్లి, రేకుర్తి చెరువులను అమ్రుత్ నిధులతో పునరుద్దరించి మినీ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. సోమవారం రోజున కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పలువురు బీజేపీ కార్పొరేటర్లతో కలిసి తీగలగుట్టపల్లి, కొత్తపల్లి చెరువుల పునరుద్దరణ పనులకు కేంద్ర మంత్రి బండి సజయ్ శంకుస్థాపన చేశారు. ఆయా చెరువుల చుట్టూ అధికారులు, మేయర్, డిప్యూటీ మేయర్లతో కలిసి కలియ తిరిగారు. అమ్రుత్ 2 కింద విడుదలైన కేంద్ర నిధులతో చేపట్టబోయే పనులపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే...కరీంనగర్ కార్పొరేషన్ లో అభివ్రుద్ధి పనుల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అమ్రుత్ 2 నిధులతో తీగలగుట్టపల్లి, కొత్తపల్లి, రేకుర్తి చెరువుల పునరుజ్జీవం కోసం రూ.5.82 కోట్ల నిధులు విడుదలయ్యాయి. అందులో భాగంగా సోమవారం రోజున తీగలగుట్టపల్లి, కొత్తపల్లి చెరువుల పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేశాం.వినాయక నిమజ్జనం, బతుకమ్మ నిమజ్జనం సమయంలో భక్తులు ఇబ్బంది పడేవాళ్లు. ఇకపై ఆ ఇబ్బందులు లేకుండా చెరువులను పునరుద్దరిస్తున్నాం. చెరువు చుట్టూ బండ్ నిర్మించడంతోపాటు అందంగా తీర్చిదిద్దుతాం. కరీంనగర్ ప్రజలంతా కుటుంబాలతో కలిసి వచ్చి సేద తీరేలా చెరువులను అందంగా తీర్చిదిద్ది మినీ పర్యాటక ప్రాంతంగా మారుస్తాం.అభివ్రుద్దిలో కరీంనగర్ దూసుకుపోతోంది. కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే మెయిన్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. ప్రస్తుత కార్పొరేషన్ పాలకవర్గమంతా రాజకీయాలకు అతీతంగా గల్లీలో ఉన్న రోడ్లను నిర్మించాలని నిర్ణయించింది. రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లంతా పని చేస్తుండటం సంతోషంగా ఉంది. ఇదే విధంగా పార్టీలకు, రాజకీయాలు అతీతంగా కలిసి కట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివ్రుద్ధిని ఆపే నాథుడే ఉండరు. కేంద్రం నుండి నిధులు తీసుకొస్తాం. రాష్ట్రం నుండి నిధులు రాబడతాం. తిరుగులేని అభివ్రుద్ధి సాధిస్తాం. అభివ్రుద్దిలో కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

# ఆపరేషన్ సేఫ్ స్కూల్: రూ. 1.10 కోట్ల విలువైన పొగాకు ఉత్పత్తుల సీజ్








**విద్యాసంస్థల వద్ద విక్రయాలపై 567 కేసులు**
**పొగాకు ఉత్పత్తులే డ్రగ్స్ కు తొలిమెట్టు: నగర సీపీ వీసీ సజ్జనర్**
**విద్యార్థులు, యువత భవిష్యత్తుతో చెలగాటమాడితే**
**కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:**విద్యార్థులు, యువతను డ్రగ్స్ ఊబిలోకి నెడుతున్న విద్యాసంస్థల సమీపంలోని పొగాకు ఉత్పత్తుల విక్రయ దుకాణాలపై హైదరాబాద్ సిటీ పోలీసులు ఉక్కుపాదం మోపారు.విద్యాసంస్థల పరిసరాలను మాదకద్రవ్యాల రహితంగా మార్చే లక్ష్యంతో చేపట్టిన 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' లో భాగంగా ఈ నెల 18న విస్తృతంగా సోదాలు చేశారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న దుకాణాలపై 567 కేసులను నమోదు చేశారు. సుమారు రూ. 1.10 కోట్ల విలువైన నిషేధిత గుట్కా, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులను సీజ్ చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ వ్యాప్తంగా శనివారం సాగిన సోదాల్లో జోన్ల వారీగా నమోదైన కేసుల వివరాలను పరిశీలిస్తే.. అత్యధికంగా చార్మినార్ జోన్ పరిధిలో 119 కేసులు నమోదు కాగా, రాజేంద్ర నగర్ జోన్ లో 102, గోల్కొండలో 98 కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా ఖైరతాబాద్ లో 78, సికింద్రాబాద్ లో 64, జూబ్లీ హిల్స్ లో 54, శంషాబాద్ జోన్ పరిధిలో 52 కేసులను పోలీసులు నమోదు చేశారు. విద్యార్థుల, యువత ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై పోలీసులు కఠిన చట్టాలను ప్రయోగించారు. పట్టుబడిన ఉత్పత్తులు, దుకాణదారుల నేర తీవ్రతను బట్టి సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం (కోట్పా), భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సంబంధిత సెక్షన్లు,జువైనల్ జస్టిస్ (జేజే) యాక్ట్ - సెక్షన్ 77 మరియు 79, ఈ-సిగరెట్ల నిషేధ చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు.సుమారు వేల మందికి పైగా పోలీస్ సిబ్బంది ఏకకాలంలో సోదాల్లో పాల్గొన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్, నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (ఎ-చీజుజె), రిజర్వ్ పోలీస్ మరియు ప్రత్యేక బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి.డ్రగ్స్ రహిత సమాజం కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఆపరేషన్ సేఫ్ స్కూల్ ను ప్రారంభించామని హైదరాబాద్ సీపీ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు తెలిపారు. విద్యాసంస్థల సమీపంలో గుట్కా, సిగరెట్లు తదితర పొగాకు ఉత్పత్తులు సులభంగా లభించడం వల్ల విద్యార్థులు, యువత తొలుత సరదాగా వాటికి ఆకర్షితులవుతున్నారని అన్నారు. ఆ నికోటిన్ కు క్రమేణా అలవాటు పడి, చివరకు డ్రగ్స్, గంజాయి వంటి తీవ్రమైన వ్యసనాల వైపు మళ్లే అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఉందన్నారు. "డ్రగ్స్ మహమ్మారికి పొగాకు ఉత్పత్తులే ముఖద్వారం. ఈ ప్రమాదకరమైన గొలుసుకట్టును ప్రాథమిక దశలోనే తుంచేయాలన్నదే 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' ముఖ్య ఉద్దేశం. యువత భవిష్యత్తును నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. ఈ తనిఖీలు ఇక్కడితో ఆగిపోవు.. విద్యార్థులు, యువత భద్రత కోసం ఈ సోదాలు నిరంతరం కొనసాగుతాయి," అని అన్నారు. విద్యాసంస్థల పవిత్రతను దెబ్బతీస్తూ, విద్యార్థుల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. పాఠశాల, కళాశాల విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా, హైదరాబాద్ నగర పోలీసులు ఇకపై ఈ నియమాన్ని నిరంతరం అమలు చేస్తూనే ఉంటారని చెప్పారు. ఈ చట్టవిరుద్ధ కార్యకలాపాల పట్ల 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంభిస్తున్నట్లు పేర్కొన్నారు.అంతేకాకుండా, సోదాల సమయంలో విద్యాసంస్థల సమీపంలోని అనేక పాన్ షాపులు, టీ షాపులు, ఇతర దుకాణాలు కూడా పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయని, తద్వారా ఆ ప్రాంతంలో ప్రయాణించే పిల్లలు మరియు మహిళలకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్న విషయాన్ని గమనించామని వివరించారు. అందువల్ల, ఏవైనా విద్యాసంస్థల సమీపంలో పనిచేస్తున్న దుకాణ యజమానులందరూ కోట్పా చట్టంలోని నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, అలాగే దుకాణాల పరిసరాల్లో పరిశుభ్రత మరియు శుభ్రతను పాటించాలన్నారు. ఇంకా, నగరంలో ఎక్కడైనా ఏ దుకాణదారుడైనా మైనర్లకు పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే, వారిపై జువెనైల్ జస్టిస్ యాక్ట్, 2015లోని సెక్షన్ 77 కింద చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. సామాజిక బాధ్యతగా ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలు, కళాశాలలు లేదా ఇతర విద్యాసంస్థల సమీపంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా సిగరెట్లు, గుట్కా, ఈ-సిగరెట్లు లేదా ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని కోరారు. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (ఎ-చీజుజె) ఫోన్ నంబర్ 8712661601 కు సమాచారం అందించాలని సూచించారు.

# హుజూరాబాద్ డంప్ యార్డ్ పై బీజేపీ యుద్ధభేరీ...

**నిరసనలు, రాస్తారోకోలతో ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయం**
**ఉద్యమ కార్యాచరణపై హుజూరాబాద్ నాయకులతో**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ భేటీ**
**ఉద్యమ సెగ సర్కార్ పెద్దలకు తగిలేదాకా పోరాడండి**
**డంప్ యార్డ్ ఏర్పాటైతే హుజూరాబాద్ ప్రజల బతుకులు దుర్భరమే**
**ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం**
**చివరకు పెళ్లి సంబంధాలు కూడా రాని దుస్థితి ఏర్పడింది**
**కరీంనగర్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల**
**ప్రజల దుస్థితిని కళ్లారా చూస్తున్నా**
**అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధం కండి**
**బీజేపీ శ్రేణులకు బండి సంజయ్ పిలుపు**



**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 20:**హుజూరాబాద్ శివారులో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ యుద్ధ భేరీ మోగించింది. నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలు, దీక్షలుసహా వివిధ రూపాల్లో ఉద్యమాన్ని తీవ్ర తరం చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాటాలను కొనసాగించేందుకు సిద్దమవుతోంది. బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో హుజూరాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు సోమవారం రోజున కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో భేటీ అయ్యారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయంతో హుజూరాబాద్ ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయా పార్టీ శ్రేణులు కేంద్ర మంత్రి ద్రుష్టికి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటైతే ఆ పరిసరాల్లో నివసించే ప్రజల బతుకులు దుర్భరంగా మారతాయని ఈ సందర్భంగా బండి సంజయ్ అన్నారు. డంపింగ్ యార్డు ఉంటే తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, హుజూరాబాద్ యువతకు పెళ్లి సంబంధాలు కూడా వచ్చే పరిస్థితి ఉండదని చెప్పారు. కరీంనగర్ డంపింగ్ యార్డుతో చుట్టుపక్కల ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూశానని, అలాంటి పరిస్థితి ఎవరికీ రావొద్దని అన్నారు. హుజూరాబాద్ ప్రజల ఆందోళన సహేతుకమైన నేపథ్యంలో బీజేపీ పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు. ఒక్కసారి ఉద్యమం ప్రారంభిస్తే... వెనకడుగు వేయొద్దని, సర్కార్ దిగొచ్చేదాకా వివిధ రూపాల్లో ఉధ్రుతంగా పోరాడుతూనే ఉండాలని చెప్పారు. ఉద్యమ సెగ సర్కార్ పెద్దలకు తాకే దాకా పోరాడాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలను సంపూర్ణంగా అందిస్తానని హామీ ఇచ్చారు. కొన్ని రాజకీయ పార్టీలు, నాయకులు బీజేపీ ఇమేజ్ ను దెబ్బతీసేందుకు హేళనగా మాట్లాడినా పట్టించుకోవాల్సిన అవసరం లేదని, మన పోరాటాలే వారికి జవాబు కావాలని అన్నారు. అనంతరం డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై బండి సంజయ్ చాలా సేపు చర్చించారు. ఏరోజు ఏయే కార్యక్రమాలు చేపట్టాలనే అంశంపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ నుండి రాష్ట్ర పెద్దల వరకు కలిసి నిరసనను తెలియజేయాలని కోరారు. అట్లాగే ఒకవైపు ప్రజాక్షేత్రంలో పోరాటాలను ఉధ్రుతం చేస్తూనే మరోవైపు న్యాయ పోరాటానికి సైతం సిద్ధం కావాలని సూచించారు. తొలుత రేపు హుజూరాబాద్ లో బీజేపీ ముఖ్య నేతలతో జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సమావేశమై ఉద్యమ కార్యాచరణ ప్రతిపాదనలపై చర్చించనున్నారు. అనంతరం అదేరోజు హుజూరాబాద్ లో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఆ తరువాత జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేయాలని భావిస్తున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com